

కృష్ణా జలాలు వైఎస్సార్ పుణ్యమే: వైఎస్ అవినాష్‌రెడ్డి

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



67 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పని చేశాం


సంపుటి : 03 సంచిక : 316 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, బుధవారం 31-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## మరో విముక్తి పోరాటం



❖భారతదేశ దిక్సూచి కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.

❖బ్రిటీష్ బానిస సంకెళ్ళను విముక్తి చేసి, దేశానికి కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం సాధించిందని తెలిపారు.

భారతదేశ దిక్సూచి కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. విజయవాడ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు.బ్రిటీష్ బానిస సంకెళ్ళను విముక్తి చేసి, దేశానికి కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం సాధించిందని తెలిపారు. నవ భారత నిర్మాణానికి పునాదులు వేసి, దేశాన్ని అభివృద్ధిలో అగ్రపథంలో నిలబెట్టిందన్నారు. త్యాగం నుంచి స్వప్నం వరకు, ఉద్యమం నుంచి పాలన వరకు దేశమంటేనే కాంగ్రెస్ అని చెప్పారు. మిగతా 2లో

అన్నమయ్య జిల్లా పేరు యథాతథం,

జిల్లా కేంద్రం మదనపల్లెకు మార్పు

మొత్తం 24 కీలక అంశాలపై చర్చించి ఆమోదించిన మంత్రివర్గం

వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాలు

కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసిలకు సీఎం చంద్రబాబు అభినందనలు

విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయుడిగా అర్జున్

హంపికి పలువురు ఏపీ మంత్రులు, అర్జున్‌కు బండి సంజయ్ ప్రశంసలు

ఎట్టకేలకు జిల్లాల పునర్విభజన అంశం ఒక కొలిక్కి వచ్చింది. ఏపీ కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు ఆమోదం లభించింది.

సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రతిపాదనలకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

అందులో భాగంగా అన్నమయ్య జిల్లాలోని నియోజకవర్గాల మార్పునకు సూత్రప్రాయంగా అంగీకరం తెలియజేసింది.

### జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు

# ఏపీ కేబినెట్ ఆమోదం

**జనవరి 1 నుంచి కొత్త మార్పులు అమల్లోకి**

**ప్రజాభీష్టం మేరకు జిల్లాల పునర్వ్యవస్థీకరణకు క్యాబినెట్ ఆమోదం**

**మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు నిర్ణయం**

ఎట్టకేలకు జిల్లాల పునర్విభజన అంశం ఒక కొలిక్కి వచ్చింది. ఏపీ కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు ఆమోదం లభించింది.సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రతిపాదనలకు మిగతా 2లో



### కూటమి పాలనలో నిలువెత్తు

## నిర్లక్ష్యంలో ఆలయాలు



▸▸రాష్ట్రంలో ఆలయాలు, దేవుళ్లను రాజకీయాల కోసం వాడుకుంటున్న కూటమి ప్రభుత్వ తీరుపై ప్రజలు చీదరించుకంటున్నారని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు.

▸▸కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీటీడీలో అనేక అపచారాలు జరుగుతున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని మండిపడ్డారు.

రాష్ట్రంలో ఆలయాలు, దేవుళ్లను రాజకీయాల కోసం వాడుకుంటున్న కూటమి ప్రభుత్వ తీరుపై ప్రజలు చీదరించుకంటున్నారని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

## ఇది మంచిది కాదు

పారిశ్రామిక అవసరాలకు వెండి చాలా కీలకమని వ్యాఖ్య

ఈ ఏడాది ఏకంగా 158 శాతం మేర పెరిగిన వెండి ధరలు

స్పెక్యులేటివ్ ట్రేడింగ్, పెరిగిన డిమాండ్ వల్లే ధరల పెరుగుదల



ప్రపంచ మార్కెట్లలో వెండి ధరలు రికార్డు స్థాయిలో పరుగులు పెట్టడంపై టెస్లా, స్పేస్ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పారిశ్రామిక అవసరాలకు మిగతా 2లో

### నూర్ ఖాన్ బేస్‌పై భారత్ దాడులను బహిరంగంగా అంగీకరించిన పాక్

మే నెలలో ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ పై భారత్ దాడులు

భారత్ 80కి పైగా డ్రోన్లను ప్రయోగించిందన్న పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్

నూర్ ఖాన్ వైమానిక స్థావరాన్ని ఒక డ్రోన్ తాకిందని వెల్లడి



ఈ ఏడాది మే నెలలో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన సైనిక చర్యలు పాక్ సైన్యాన్ని తీవ్రంగా కుదిపేశాయని ఇప్పుడు స్పష్టమవుతోంది. మిగతా 2లో

### యుద్ధాన్ని ప్రస్తుత సరిహద్దుల వద్ద నిలిపివేయాలన్నది కొత్త ప్రణాళిక

శాంతికి చేరువయ్యాం.. ఉక్రెయిన్ యుద్ధం ముగింపుపై ట్రంప్ కీలక ప్రకటన

జెలెన్ స్కీతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక భేటీ

డాన్‌బాస్ ప్రాంత భవిష్యత్తుపైనే ప్రధానంగా ప్రతిష్టంభన

భూభాగాల అప్పగింతపై ప్రజాభిప్రాయ సేకరణకు జెలెన్ స్కీ సుముఖత



రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. శాంతి చర్చలు మునుపెన్నడూ లేనంతగా పురోగమించాయని, త్వరలోనే ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మిగతా 2లో

### బంగ్లాదేశ్‌లో మైనారిటీల రక్షణ ముఖ్యం



❋మైనార్టీల భద్రత అత్యంత కీలకమన్న ఒవైసీ

❋భారత్- బంగ్లా మధ్య సానుకూల చర్చలకు కేంద్రం తీసుకుంటున్న చర్యలకు మద్దతిస్తామని వ్యాఖ్య

❋సెక్యులర్, జాతీయవాద పునాదులపై బంగ్లాదేశ్ ఏర్పడిందన్న ఒవైసీ

బంగ్లాదేశ్‌లో దీపు చంద్ర దాస్, అమృత్ మండల్‌పై జరిగిన దాడులను ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. భారత్-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు బలంగా ఉండాలని కోరుకుంటూ, మైనారిటీల రక్షణ కోసం భారత ప్రభుత్వం తీసుకునే చర్యలకు తాము మద్దతు ఇస్తామని ప్రకటించారు. బంగ్లాదేశ్ రాజ్యాంగ విరుద్ధంగా అక్కడ హింస జరుగుతోందని, మహమ్మద్ యూనస్ మిగతా 2లో

కాళేశ్వరం వేగం పాలమూరుపై చూపలేదు: సీఎం రేవంత్

కేసీఆర్ రీడిజైన్ చేసి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని ధ్వజం

కృష్ణా జలాలపై మంత్రి ఉత్తమ్‌తో కలిసి సమీక్ష

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు వాయిదా పడింది.

అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి తన ఛాంబర్‌లో మంత్రులు, విప్‌లతో సమావేశం నిర్వహించారు.

ముఖ్యంగా నీటివాటల విషయంలో మంత్రులు అందరూ అలర్ట్‌గా ఉండాలని సీఎం ఆదేశించినట్లు తెలిసింది.

బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకునే పనిలో ఉందని సీఎం రేవంత్ తెలిపారు.

సభలో ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చేందుకు మంత్రులు సిద్ధం కావాలని సూచించారు.

ప్రతిపక్షం అడిగే ప్రతి అంశానికి సమాధానం ఇవ్వాలన్నారు. జనవరి 4 వరకు సభ జరిగే అవకాశం ఉందని సీఎం తెలిపారు.

శాసనసభలో ప్రతిపక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్ ఇవాళ సభకు వచ్చి త్వరగా వెళ్లిపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు.

### జిల్లాల వారీగా మంత్రులు ఎదురుదాడికి

# సిద్ధం కావాలి

**అలర్ట్‌గా ఉండండి..**

**మంత్రులతో ముగిసిన సీఎం రేవంత్ రెడ్డి భేటీ**

**ఆ విషయం కేసీఆర్‌నే అడగాలి**

**సభలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ముఖ్యం**



జనవరి 4 వరకు సభ జరిగే అవకాశం ఉందని సీఎం తెలిపారు.శాసనసభలో ప్రతిపక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్ ఇవాళ సభకు వచ్చి త్వరగా వెళ్లిపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు.కేసీఆర్ వెంటనే ఎందుకు వెళ్లారన్నది ఆయననే అడగాలన్నారు.

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు వాయిదా పడింది. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి తన ఛాంబర్‌లో మంత్రులు, విప్‌లతో సమావేశం నిర్వహించారు.దాదాపు గంట పాటు మంత్రులతో సీఎం భేటీ అయినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ముఖ్యంగా నీటివాటల విషయంలో మంత్రులు అందరూ అలర్ట్‌గా మిగతా 2లో

### సర్పంచ్‌లకు సీఎంతో ఏం పని లేదు



⌘గ్రామ పంచాయతీలకు నిధులు తీసుకువస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కౌంటర్ ఇచ్చారు.

⌘నిధుల కోసం రేవంత్ రెడ్డి ఎక్కడికీ పోవాల్సిన పని లేదని పంచాయతీ ఖాతాల్లో కేంద్రం నేరుగా నిధులు జమ చేస్తుందన్నారు.

⌘సర్పంచ్ లకు సీఎంతో ఏం పని లేదన్నారు.

గ్రామ పంచాయతీలకు నిధులు తీసుకువస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కౌంటర్ ఇచ్చారు.నిధుల కోసం రేవంత్ రెడ్డి ఎక్కడికీ పోవాల్సిన మిగతా 2లో

## డేటా అంతా ఎలాంటి తప్పులు లేకుండా సరిగా ఉండాలి”

**కమిటీల నియామకాలు నిర్మాణాత్మకంగా జరగాలి**

వైఎస్సార్‌సీపీ కమిటీల నిర్మాణంపై నాయకులంతా సీరియస్‌గా దృష్టి పెట్టాలని.. ఇది ఒక స్పెషల్ డ్రైవ్‌లా ముందుకు తీసుకెళ్లాలని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు.

ఆయన వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై సమీక్ష జరిపారు.



వైఎస్సార్‌సీపీ కమిటీల నిర్మాణంపై నాయకులంతా సీరియస్‌గా దృష్టి పెట్టాలని.. ఇది ఒక స్పెషల్ డ్రైవ్‌లా ముందుకు తీసుకెళ్లాలని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ మిగతా 2లో

### కాంగ్రెస్ సిద్ధాంతాలకు మరణం లేదు



ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వెల్లడి

ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అంటేనే ఒక సిద్ధాంతమని ఆ పార్టీ అధ్యక్షుడు ఖర్గే చెప్పారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు మరణం లేదని అన్నారు. ఆదివారం ఢిల్లీలో పార్టీ ప్రధాన కార్యాలయం 'ఇందిరా భవన్'లో కాంగ్రెస్ 140వ మిగతా 2లో

## జిల్లా కేంద్రం మార్పు వల్ల ప్రజల్లో ఆందోళన పెరుగుతుంది

**ఏపీ క్యాబినెట్ సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి భావోద్వేగం**

అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి

ఇకపై అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లె

మంత్రిని ఓదార్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

రాయచోటి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని సీఎం హామీ



అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి మార్పు అంశంపై నేడు ఏపీ కేబినెట్ సమావేశంలో మిగతా 2లో

## మత్తు పదార్థాల వల్ల యువత విలువైన జీవితం నాశనం

సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్..




**నందికొట్కూరు డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నంద్యాలజిల్లా నందికొట్కూరు పట్టణంలోని శ్రీ నంది జూనియర్ కళాశాలలో మంగళవారం జిల్లాయువజన సంక్షేమ శాఖ %-% సెట్కూరు ఆధ్వర్యంలో మత్తుపదార్థాల వ్యసనం %-% పర్యవసానాలు మరియు సైబర్ క్రైమ్ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్ మాట్లాడుతూ మత్తుపదార్థాలకుఅలవాటు పడితే యువత తమ విలువైన జీవితాన్ని కోల్పోతారని హెచ్చరించారు.మాదకద్రవ్యాలు యువతను పెడదారిన పడేలా చేసి వారిభవిష్యత్తును అంధకారంగా మారుస్తాయని తెలిపారు. సిగరెట్లు, మద్యపానం వంటి అలవాట్లను ఫ్యాషన్‌గా భావించి ప్రారంభించడం చివరకు డ్రగ్స్‌కు దారి తీస్తుందని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు మొద్దుబారి పోవడంతో పాటు గుండె, కాలేయం వంటి ముఖ్య అవయవాలు దెబ్బతింటాయని, రోగనిరోధక శక్తి తగ్గిపోతుందని వివరించారు. సమాజానికి చీడగా మారిన మత్తుపదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి సోమ శివారెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ లేదా మత్తుపదార్థాల వినియోగం, సరఫరాలో దొరికితే కఠిన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. డ్రగ్స్, గంజాయి, కోకైన్, నాటు సారా వంటి వాటి వినియోగం లేదా సరఫరా గురించి సమాచారం తెలిసినట్లయితే పోలీసులకు టోల్ ఫ్రీ నెంబర్ 1972కు తెలియజేయాలని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్, సెట్కూరు సూపరింటెండెంట్ డి. శ్యాంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ వెంకటేశ్వర స్వామి కృపతో భక్తుల హర్షధ్వానాలు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు అన్నదానం..




**నందికొట్కూర్ డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** వైష్ణవులకు అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు తరలివచ్చి వైకుంఠ ద్వార దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణ, భజనలతో మార్మోగింది. పండుగ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో వెలిగింది.

## తాళ్లూరు వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు దంపతులు





**కాకినాడ జిల్లా డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా అత్యంత ప్రాచీన ఆలయం గండేపల్లి మండలం తాళ్లూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా ఆ దేవదేవుడి దర్శనం చేసుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) శ్రీమతి మాధురి రత్న ఆండాళ్ దంపతులు అనంతరం ఆయనను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం భగవత్ రామానుజ చార్యుల సమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా తాళ్లూరు శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నామని ఆ దేవదేవుడు ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఉండే పకృతి వైపరీత్యాలు నుండి ప్రజలందరినీ కాపాడి పాడి పంటలతో సుఖసంతోషాలతో రాబోయే సంక్రాంతిని అందరూ ఆనంద ఉత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆ స్వామివారిని కోరుకున్నానని కొండబాబు తెలియజేశారు.

## ఫారెస్ట్ మరియు రెవెన్యూ అధికారులు పై చర్యలు తీసుకోవాలి ప్రెసిడెంట్ గారు.




**డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం మండలం ఇనపనూరు గ్రామంలో ఈ రోజున గిరిజన పేద రైతులు గిరిజన మహిళ రైతులు ఫో%ఎబ%కొట్టుకుని సాగు చేసుకుంటూ ఉండగా పోడు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న ఆధారపడుతూ జీవిస్తున్నటువంటి గిరిజన మహిళ రైతులపై ఫారెస్ట్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు వారి మీదపడి దాడి చేయటం చాలా అమానుషమైన సమైన చర్య అని ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు ఈ రోజున బుట్టాయిగూడెం గ్రామంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ విషయంలో స్థానిక రైతులు గిరిజన రైతులు ప్రజా సంఘాలు ఆదివాసి సంఘాలు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు గారు మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులు రెవిన్యూ అధికారులు గిరిజన రైతులపై మహిళా రైతులపై దాడి చేయటం గాయపరచడం చాలా అమాసమైన చర్యని మండిపడ్డారు.ఈ విధంగా దాడులు జరిపిన అధికారులపై ఫారెస్ట్ రెవెన్యూ అధికారులపై ఎస్సీ ఎస్టీ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి బాధ్యత గిరిజనులకు మహిళ రైతులకు తగిన న్యాయం చేయగలరని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెంనాయకులు ఆదివాసి సంఘాలు ప్రజా సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## నగర సంకీర్తన లో పాల్గొన్న భక్తులు.

ఉత్తర ద్వార దర్శనం తోనే వైకుంఠ ప్రాప్తి.







**పుల్లల చెరువు, డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం వల్ల మోక్ష ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం.వైకుంఠ ఏకాదశి పండుగ సందర్భంగా పుల్లల చెరువు మండలంలోని రామాలయాలు మంగళవారం హరిణామస్మరణతో మారుమోగి పోయాయి. దేవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తుల తాకిడి ఎక్కువైంది.మండల కేంద్రమైన పుల్లల చెరువు లోని కోదండ రామస్వామి దేవస్థానం లో వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుఝామునుంచి ఉత్తర ద్వార దర్శనం చేసుకొనేందుకు భక్తులు ఎగ బడ్డారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు కొర్లకుంట.జానకీరఘు,మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గోపవరపు.గురునాధం మాట్లాడుతూ,పూర్వం పాల సముద్రం మీద తేలియాడే విష్ణుమూర్తిని దర్శించుకొందుకు ముక్కోటి దేవతలంతా ఈ ఏకాదశి తిథి నాడు వైకుంఠానికి చేరుకుంటారని ప్రతీతి అని వైకుంఠంలోని విష్ణుమూర్తి దర్శనం ఏకాదశి నాడు జరుగుతుంది గనుక వైకుంఠ ఏకాదశి అనే పేరు వచ్చిందన్నారు.వైకుంఠ ఏకాదశి రోజున మహావిష్ణువు ను దర్శించుకున్న మధు కైటబులు అనే రాక్షసులకు శాప విమోచనం కలిగిందని పురాణాలు చెబుతున్నామని,భక్తులు కూడా ఉత్తర ద్వారాదర్శనం చేసుకొన్న యెడల మోక్ష ప్రాప్తి కలుగుతుందన్నారు..ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ పూజారి శేషభట్టారు. ఆనంతా చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ధనుర్మాసం సందర్భంగా వేకువ ఝామునుంచి భక్తులు నగర సంకీర్తన న8ర్వహించారు.ముక్కోటి ఏకాదశి,ధనుర్మాసం కలయికతో అధిక సంఖ్యలో నగర సంకీర్తనలో పాల్గొన్నారు.పట్టణంలోని పురవీధులలో జై శ్రీరామ్ నినాదాలు మిన్నుముట్టాయి.ఈ కార్యక్రమంలో వైశ్య ప్రముఖులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# మన్యంలో అక్రమ ప్రైవేటు జీపుల దందా

పోలీసు, రవాణా శాఖల నామమాత్రపు తనిఖీలు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం.

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు జీపులు.



**జి.మాడుగుల డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మన్య ప్రాంతంలో ప్రైవేటు జీపులు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా తిరుగుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. సరైన పత్రాలు లేకుండా, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తూ, అధికంగా చార్జీలు వసూలు చేస్తూ జీపు యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడుతున్నాయి. ఈ అక్రమాలను అరికట్టాల్సిన రవాణా శాఖతో పాటు పోలీసు శాఖ కూడా నామమాత్రపు తనిఖీలకే పరిమితమవడంతో పరిస్థితి రోజురోజుకూ ప్రమాదకరంగా మారుతోంది. ప్రత్యేకంగా ఘాట్ మార్గాలైన సోలభం, వంజరి వంటి అత్యంత ప్రమాదకర రహదారులపై పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి జీపులు నడుపుతున్నారు. వంకర తిరుగుల ఘాట్ రోడ్లపై అధిక లోడుతో ప్రయాణించడం వల్ల ఇప్పటికే అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ మార్గాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పదుల సంఖ్యలో ప్రజలు మృతి చెందగా, వందల సంఖ్యలో గాయాలపాలయ్యారు. అయినప్పటికీ అక్రమ జీపులపై నియంత్రణ కనిపించడం లేదు. నిబంధనల ప్రకారం వైట్ బోర్డు నంబర్ గల వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించడం పూర్తిగా నిషేధం. ప్రయాణికుల రవాణాకు అనుమతి ఉన్న వాహనాలకు యెల్లో బోర్డు, చెల్లుబాటు అయ్యే పర్మిట్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, డ్రైవర్‌కు సరైన లైసెన్స్ తప్పనిసరి. ఆర్‌సీ బుక్‌లో పేర్కొన్న పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనం సీజ్ చేయడం, భారీ జరిమానాలు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వంటి చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే మన్యంలో ఈ నిబంధనలన్నింటినీ తుంగలో తొక్కుతూ వైట్ బోర్డు జీపుల్లోనే ప్రయాణికులను ఎక్కించి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినప్పటికీ, కొద్దిసేపు మాత్రమే వాహనాలను ఆపి, ఆ తరువాత వదిలేయడం, కొన్ని చోట్ల ఎలాంటి తనిఖీలు లేకుండా వాహనాలు దూసుకెళ్లడం చూస్తున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే పోలీసులు రంగంలోకి దిగడం, ఆ తరువాత మళ్లీ అదే పరిస్థితి కొనసాగడం పరిపాటిగా మారిందని విమర్శిస్తున్నారు. రవాణా శాఖతో పాటు పోలీసు శాఖ అధికారులు కూడా ఈ అక్రమాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో జీపు యాజమాన్యాలు మరింత ధైర్యంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. నిత్యం ప్రయాణించే గిరిజన ప్రజల భద్రతపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ప్రాణాలను కాపాడాలంటే ఇకనైనా కఠిన చర్యలు తప్పవని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా ప్రయాణికులను తరలిస్తున్న జీపులపై పోలీసు%-%రవాణా శాఖల సంయుక్త ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, వైట్ బోర్డు వాహనాల సీజ్‌పర్మిట్ లేని జీపులపై కేసులుఅధిక లోడుతో నడిపే డ్రైవర్ల లైసెన్స్ రద్దుఘాట్ మార్గాల్లో నిరంతర తనిఖీలు, చెక్‌పోస్టులుఅమలు చేయాలని కోరుతున్నారు. మన్య ప్రాంత ప్రజల ప్రాణాలు చౌక కాదని, పోలీసు%-%రవాణా శాఖల నామమాత్రపు తనిఖీలు ఇకనైనా ముగించాలని, ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని అక్రమ జీపు రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం

అన్ని దానాల కన్నా గొప్పదానం అన్నదానం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ....

జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖ బుల్లి రాజు





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి చెందిన కీర్తిశేషులు జామి రాంబాబు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా గొప్పదానం అన్నదానం అని ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నా క్యాంటీన్ ద్వారా నిర్వహిస్తుంటే జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రభుత్వ అన్న క్యాంటీన్ ఏర్పాటు అయ్యేవరకు దాతల సహకారంతో నాలుగున్నర సంవత్సరాలగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, కొత్త కొండబాబు, రేఖ బుల్లి రాజు, వేములకొండ జోగారావు, యల్లమిల్లి సీఎం, బద్ది సురేష్,గని శెట్టిసన్యాసిరావు, మమ్మన దుర్గాప్రసాద్,చందకవెంకటరమణ ,బత్తుల గణేష్, మంచాల హేమాద్రి, ప్రసాద్, గేద్దం అచ్చిరాజు,కందుల సత్యనారాయణ ,తాండ్రంగి అచ్చారావు, బొడ్డు ప్రసాద్, బత్తుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండ నుండి ఆధోనికి మాత్రమే బస్సు సర్వీస్ నడపాలి.

ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు కు సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం.



**దేవనకొండ డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ నుండి ఆధోనికి మాత్రమే రెండు పూటలా బస్సు సర్వీసును నడపాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావును సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు లు కోరారు. మంగళవారం పత్తికొండ ఆర్టిసి ప్రాంగణంలో సిపిఐ బృందం ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావును కలిసి పలు సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవనకొండ మండలము నుండి నిత్యం ఆదోనికి రాకపోకల నిమిత్తం ప్రజలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణం కొనసాగిస్తుంటారని పేర్కొన్నారు. ప్రస్తుతము ఆదోని వయా ఆస్పరి, దేవనకొండ మీదుగా కర్నూలుకు ఒకసారి మాత్రమే సర్వీసు నడుపుతున్నారు. దీనివలన ప్రయాణికులు మధ్యాహ్నం నుండి రాత్రి వరకు బస్సు కోసం వేచి చూసే ధోరణి ఎక్కువగా ఉందన్నారు. ప్రతిరోజు వందల సంఖ్యలో ఆదోనికి ప్రయాణం చేసేవారు తిరిగి వచ్చే సమయంలో పత్తికొండ మీదుగా పత్తికొండ, ఆస్పరి మీదుగా దేవనకొండకు చేరుకుంటున్నారని తెలిపారు. దీనివలన మహిళలు, గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు వ్యయ ప్రయాస ఎదుర్కోవలసి వస్తోందన్నారు. కావున ప్రయాణికుల సౌలభ్యం దృష్ట్యా కేవలము దేవనకొండ నుండి వయా ఆస్పరి మీదుగా ఆదోనికి మాత్రమే బస్సు సర్వీసును కనీసం రెండు పూటలైన నడపగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు.. తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న...

టిడిపి మిడుతూరు మండలం కన్వీనర్... కాతా. రమేష్ రెడ్డి



**నందికొట్కూరు డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మిడుతూరు మండలం దేవనూరు గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా టిడిపి మిడుతూరు మండల కన్వీనర్ కాతా. రమేష్ రెడ్డి ఆలయ ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి స్వామిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు టిడిపి ప్రభుత్వానికి, టిడిపి నాయకులకు, కార్యకర్తలుకు,రైతులకు, మహిళలకు, ప్రజలకు, అందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నామన్నారు. ఈ సందర్భంగాఆలయ పూజారులు మరియు నాగేంద్ర కాతా.రమేష్ రెడ్డికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ గౌడ్, మహేష్, రంగడు, శీను రంగస్వామి, జనార్ధన్ గౌడ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏడిపై కాఫీ రైతుల ఆగ్రహం.



**జి.మాడుగుల: డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** పాడేరు ఐటిడిఏ మరియు చింతపల్లి మాక్స్ ఆధ్వర్యంలో కాఫీ రైతుల నుంచి కాఫీ పండ్ల కొనుగోలు చేపట్టారు. గతంలో కిలో కాఫీకి రూ.60 చొప్పున కొనుగోలు చేయగా, అనంతరం ధరను రూ.70కు పెంచి చెల్లిస్తామని అధికారులు ప్రకటించారు. అయితే వాస్తవంగా రైతుల ఖాతాల్లో రూ.70 కాకుండా కేవలం రూ.60 మాత్రమే జమ కావడంతో కాఫీ రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దళారులు కిలో కాఫీకి రూ.80 నుంచి రూ.100 వరకు చెల్లించి కొనుగోలు చేస్తున్నారని, ఐటిడిఏ ఆధ్వర్యంలో మాత్రం తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగానే కొనసాగితే వచ్చే ఏడాది ఐటిడిఏకు కాఫీ విక్రయించేది లేదని రైతులు స్పష్టం చేశారు. గ్రామీణ బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ఖాతా నంబర్ల మార్పుల కారణంగా కొంతమంది రైతులకు డబ్బులు జమ కాకపోవడంతో, మంగళవారం (30వ తేదీ) ఐటిడిఏ కాఫీ ఏడి లకే బొంజు బాబు ఆధ్వర్యంలో మాక్స్ ప్రెసిడెంట్ సింహాచలం, జి.మాడుగుల మండల కాఫీ సిబ్బంది సహకారంతో గ్రామీణ బ్యాంకు ఖాతాలు కలిగిన కాఫీ రైతులకు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు కాఫీ ఏడిని నిలదీయగా, కిలోకు పెరిగిన రూ.10ను త్వరలోనే రైతుల అకౌంట్లకు జమ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

## బ్రాహ్మణకొట్కూరు ఎస్సై వి. మణికంఠ నేతృత్వంలో నాటు సారాయి విక్రయంపై దాడి..

10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం.. నిందితుడు రిమాండ్‌కు..



**నందికొట్కూరు డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు పరిధిలోని బొల్లవరం గ్రామంలో అక్రమంగా నాటు సారాయి విక్రయం జరుగుతున్నట్లు సమాచారం అందడంతో బ్రాహ్మణకొట్కూరు ఎస్సై వి. మణికంఠ మంగళవారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో పోలీసు సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడిలో నందికొట్కూరు షికారిపేటకు చెందిన నీలి షికారి సురేష్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 10 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి న్యాయస్థానానికి హాజరు పరచగా, రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్సై వి. మణికంఠ స్పష్టం చేశారు.

## మన జగ్గంపేటలో విద్యారంగంలో మరో నూతన అధ్యాయానికి నాంది పలుకుతూ నారాయణ స్కూల్స్ నిర్మాణం

ముక్కోటి ఏకాదశి సందర్భంగా నారాయణ పాఠశాలల జి ఎమ్ శ్రీ వేమిరెడ్డి విజయ భాస్కర రెడ్డి, ఎజిఎమ్ శ్రీమతి స్రవంతి, శ్రీ కొత్త కొండబాబు చేతుల మీదుగా ఆఫీస్ ప్రారంభం



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆసియాలోనే అతి పెద్ద విద్యా సంస్థ అయిన నారాయణ విద్యా సంస్థ మన జగ్గంపేట లో మరో నూతన అధ్యాయానికి నాంది పలికింది, మొట్టమొదటి సారిగా మన జగ్గంపేటలో సి బి ఎస్ సి కరిక్యంతో 2026- 27 విద్యా సంవత్సరం నుండి మన ముందుకు వస్తోంది. విక్టరీ బజార్ వెనుక నూతన భవన నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం నూతన ఆఫీసును సర్వీస్ రోడ్ లోని విక్టరీ బజార్ వెనుక ఉన్న పాఠశాల ప్రాంగణంలో నారాయణ పాఠశాలల ఏజిఎం స్రవంతి, బిల్డర్ కొత్త కొండ బాబు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజీఎం స్రవంతి మాట్లాడుతూ చదువుపై ఏక్రాగ్రత కోసం, లక్ష్యాన్ని చేరాలనే పట్టుదల కోసం, గెలిపే లక్ష్యంగా జీవించే వారికోసం నారాయణ స్కూల్స్ జగ్గంపేటలో న్యూ బ్రాంచ్ ప్రారంభిస్తున్నామని అందులో భాగంగా విక్టరీ బజార్ వెనకాల నూతన స్కూల్ భవనాలు శరవేగంగా నిర్మాణం అవుతున్నాయని నర్సరీ నుండి తొమ్మిదవ తరగతి వరకు అడ్మిషన్ రిజిస్ట్రేషన్ ప్రారంభించామని ప్లే వే మెథడ్ శిక్షణ, టెక్నాలజీని అనుసంధానం చేస్తూ రూపుదిద్దుతున్న క్లాస్ రూమ్స్, ఓర్పు నేర్పు గల అనుభవతులైన స్టాఫ్ ఎలా అన్ని రకాల వసతులతో నారాయణ విద్యాసంస్థలు జగ్గంపేటలో నెలకొల్పుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

## నీలాద్రి రావు పేటలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో మెగా యూత్ క్రిస్టమస్ వేడుకలు

హాజరైన జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు





**కాకినాడ జిల్లా గండేపల్లి డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో మెగా క్రిస్టమస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. దైవజనులు సకా ప్రసాద్, బుల్లి రాజు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, నీలాద్రి రావు పేట గ్రామ టిడిపి అధ్యక్షులు కురుకూరి చౌదరి హాజరై కేక్ కట్ చేసి క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం మానవాళిని ఎప్పుడు కాపాడే దైవజనులు ఏసుప్రభువు అని ఆయన పుట్టిన డిసెంబర్ నెలలో క్రిస్మస్ వేడుకలు క్రైస్తవ సోదరులు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని అందులో భాగంగా జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మేము కూడా పాలుపంచుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, కురుకూరి రమేష్, కందుల భద్ర రావు,చిట్యాల బాబ్జి, పరిమి సత్తిబాబు, దారబల్ల సద్గురు మూర్తి, తంగెళ్ల అప్పారావు, దార బల్ల శివ గోవిందు, లండ సత్తిబాబు,కట్టు అప్పారావు, జై భీమ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా తాళ్లూరు శ్రీ వెంకటేశ్వర స్వామి(జియ్యాన్న మఠం) దేవస్థానంలో వైకుంఠ ద్వార దర్శనం

జియ్యాన్న మఠం అర్చక పండితులు అందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేసిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి





**కాకినాడ జిల్లా గండేపల్లి డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని అతి ప్రాచీన ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచిన తాళ్లూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి(జి య్యాన్న మఠం) భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి కుటుంబసమేతంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. అనంతరంజియ్యాన్న మఠం అర్చక పండితులందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేసిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన దేవస్థానం చైర్మన్ దాపర్తి సీతారామయ్య.ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మా ప్రియతమ నేత ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి జ్యోతుల నవీన్ కి ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నియోజకవర్గ ప్రజలందరూఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో స్వామివారి ఆశీస్సులు లభించాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేయగా, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వైకుంఠ ఏకాదశి పవిత్రత ప్రజల జీవితాల్లో శాంతి, సద్గుణాలు, ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాలని ఈ సందర్భంగా ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు సనాతన ధర్మం కోసం పాటుపడాలని భగవద్గీత రామాయణం వంటి మన ఇతిహాసాలను పాటించాలని కోరారు. ఉత్తర ద్వార దర్శనం ద్వారా రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, సుంక విల్లి రాజు, కంచుమర్తి రాఘవ, మండపాక అప్పన్న దొర, జగ్గంపేట గండేపల్లి ఎమ్మార్వోలు, ఎండిఓ లు, తదితర ప్రముఖులు వేలాదిగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకొచ్చాయి

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ రాజా**



**ప్రత్తిపాడు డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ సమర్థ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షేమం%-%అభివృద్ధి రెండింట్లోనూ వేగంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకొచ్చాయని, ప్రజల్లో విశేష ఆదరణ పొందుతూ సూపర్ హిట్‌గా నిలిచాయని ఆమె పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల మంది విద్యార్థులకు రూ.10 వేల కోట్లకు పైగా సహాయం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6 వేల కోట్లకు పైగా మద్దతు అందించామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు రూ.50 వేల కోట్లకు పైగా వ్యయం చేసి పేదలు, వృద్ధులకు భరోసా కల్పించామని అన్నారు. దీపం%-%2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అన్న క్యాంటీన్ల ద్వారా కోట్లాది భోజనాలు అందిస్తూ పేదల జీవితాల్లో నమ్మకం పెంచుతున్నామని చెప్పారు. విద్య, ఉద్యోగ రంగాల్లో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ నియామకాలు చేపట్టామని అన్నారు. జూనియర్ లాయర్లు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు గౌరవ వేతనం, గ్రాట్యుటీ అమలు చేశామని పేర్కొన్నారు. 75 లక్షల మంది విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్థికాభివృద్ధి దిశగా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం, వన్ ఫ్యామిలీ%-%వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలు చేస్తున్నామని, విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేస్తూ భారీ పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు సృష్టిస్తున్నామని వివరించారు. వ్యవసాయం గ్రామీణాభివృద్ధి రంగాల్లో పోలవరం పనులు వేగవంతం చేయడం, రైతులకు 24 గంటల్లో చెల్లింపులు, గ్రామీణ రోడ్లు, తాగునీటి పనులతో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పష్టం చేశారు.

# నడిగడ్డ దూపాడు 1 గ్రామాలలో పొలం పిలుస్తుంది

**త్రిపురాంతకం డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం లోని నడిగడ్డ మరియు దుపాడు-1 గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి .సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే నడిగడ్డ గ్రామంలో మొక్కజొన్న, కంది పంటలను పరిశీలించటం జరిగింది. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును గమనించారు,కత్తెర పురుగు నివారణకు ముందస్తు చర్యగా కార్బొఫ్యూరాన్ గుళికలను మొవ్వ లో వెయ్యటం లేదా పురుగు ఉధృత్తి ఎక్కువ ఉన్నట్లు అయితే ఏమామేక్టీన్ బెంజోయేట్ 5% ఎస్ జి. ఎకరానికి 100 గ్రాములు పిచికారీ చేసుకోవాలి అని తెలపటం జరిగింది. అదే విధంగా వరి కోసిన ప్రతి రైతు తొందర పడి దళారులకు నమ్మి మోసపోవద్దు అని తెలపటం జరిగింది. ధాన్యం కోసిన ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రానికి లేదా వాట్సాప్ ద్వారా షెడ్యూల్ ఇచ్చు కొని ధాన్యం అమ్ముకోవాలి అని సూచించటం జరిగింది, ప్రభుత్వం వారు మద్దతు ధర 75 కేజీ లు 1792 రూపాయలు అని చెప్పటం జరిగింది. అదే విధముగా మినుము పంట వేసే రైతుల కోసం వి. బి. ఎన్ రకం మినుము విత్తనాలు మినికిట్స్ రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి అని కావలసిన వారు వ్యవసాయ సహాయకులను సంప్రదించాలి



అని కోరారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఇంకా చేపించుకోని వారు ఉంటే రైతు సేవ కేంద్రం లో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుడిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోగలరని తెలపటం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ సహాయకులు షేక్ పెద్ద మస్తాన్ వలి, గుంటి మరియు గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు.

# వైకాపాది విధ్వంసకర పాలన... కూటమిది సంక్షేమ పాలన

- మేము యువతకు లాప్ ట్యాప్‌లు ఇస్తామంటే... వారు కత్తులు ఇస్తామంటున్నారు
- మెగా డీఎస్సీతో వైకాపా నిరుద్యోగ యువతను దగా చేసింది
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు నెరవేరుస్తున్నాం
- వైకాపా పాలనలో కొత్త పెన్షన్లు లేవు... కొత్త రేషన్ కార్డులు లేవు
- రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి




**రాజమహేంద్రవరం డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అధికారంలోకి వచ్చింది మొదలు ఆఖరి నిమిషం వరకూ కూడా గత వైకాపా ప్రభుత్వం విధ్వంసకర పాలన సాగించిందని, వైకాపా నియంత పాలన పట్ల విసుగు చెందిన ప్రజలు ఇంటికి సాగనంపారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జిల్లా టీడీపీ అధ్యక్షులు, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను నెరవేరుస్తూ సంక్షేమ పాలన అందించడం జరుగుతోందన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 2025లో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సంక్షేమం... అభివృద్ధి... పెట్టుబడులు ఈ మూడు దిశలలో ముందుకు వెళ్లిందన్నారు. భవిష్యత్తులో కూడా అలాగే వెళ తుందన్నారు. "రాష్ట్రం దేవాలయం... ప్రజలే దేవుళ్లు... అభివృద్ధే లక్ష్యం... పారదర్శకతే పునాది" అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2024లో ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఒకే ఏడాదిలో రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పట్టాలెక్కించింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, ఆడబిడ్డల కోసం ప్రత్యేక నిధులు వంటి పథకాలకు వేల కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందన్నారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయంగా సుమారు 10 వేల కోట్ల రూపాయలు చెల్లించటం, పెన్షన్లకు గత 18 నెలల్లో దాదాపు 50 వేల కోట్లు ఖర్చుచేయటం వంటి అంశాలు ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, స్త్రీ శక్తి కార్యక్రమాలు, నేతన్నలకు భరోసా, ఆదరణ-3 వంటి పథకాల ద్వారా మహిళలు, కార్మికులు, సంప్రదాయ వృత్తిదారులకు ఆర్థిక బలాన్ని కల్పించడం జరిగిందని వివరించారు. 2025లో రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు 11.28 శాతానికి పైగా నమోద్కైందని నివేదికలు చెబుతున్నాయని, ఇది పెట్టుబడులు రాబట్టడం.. ప్రాజెక్టుల స్థాపనలో చూపిన సాహసానికి సంకేతమన్నారు. రహదారుల మరమ్మతులకు సుమారు 1000 కోట్లు, కొత్త రహదారుల నిర్మాణానికి 3 వేల కోట్లు ఖర్చుచేసి కనెక్టివిటీని మెరుగుపరిచింది కూటమి ప్రభుత్వమేనని తెలిపారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ఫైల్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. ఈ మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. అలాగే పోలీసు కానిస్టేబుళ్ల నియామకం చేసి రూ. 4,500 ఉన్న వారి స్టైఫండ్ ను రూ. 12,500 లకు పెంచడం జరిగిందన్నారు. తాము యువత చేతిలో ల్యాప్ ట్యాప్‌లు పెడతామంటే వైకాపా వారు కత్తులు పెడతామనడం దారుణమన్నారు. వైకాపా గతంలో మెగా డీఎస్సీ అంటూ అంటూ నిరుద్యోగ యువతను దగా చేసిందని మండిపడ్డారు. గత పాలకుల నియంత పాలన కారణంగా వినాశనానికి గురైన రాష్ట్ర పురోగతి కోసం "ఈ కూటమి ప్రభుత్వం ఇటుక ఇటుకగా పేర్చి కొత్త ఆంధ్రప్రదేశ్‌ను కట్టుతోందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల పర్యవేక్షణలో కూటమి పాలనలో రాష్ట్రంలో సంక్షేమం సురక్షితంగా... అభివృద్ధి వేగంగా... ప్రజాస్వామ్యం గర్వంగా ఉంటుందని వారు స్పష్టం చేశారు.

## చింతూరు లో హిందూ సమ్మేళన కరపత్రం విడుదల



**చింతూరు డివిజన్ న్యూస్ రిపోర్టర్ యర్రం కాశి. డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్( ఆర్ఎస్ఎస్ ) ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వంద సంవత్సరాల నిరంతర కృషి, సఫల కార్యాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తు సాధన మార్గాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడమైందని, ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటాలని, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండల కేంద్రంలో జనవరి మూడో తేదీన జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యనిర్వహణ సమితి కరపత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆ సమితి కరపత్రాన్ని స్థానిక విగ్నేశ్వర ఆలయంలో విడుదల చేశారు. శనివారం క్రికెట్ గ్రౌండ్లో ఈ కార్యక్రమం జరుగుతుందని విశిష్ట అతిథిగా పూర్వ జనానంద సరస్వతి హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే ముఖ్య అతిథిగా గడ్డం రాంబాబు, మహిళా వక్తగా బొమ్మా రెడ్డి రమణి గారు పాల్గొంటారని హిందు సమ్మేళన నిర్వాహణ కమిటీ తెలిపారు.

# ఫీడర్ అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం.



**జి.మాడుగుల డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని సోలాభం పంచాయతీ పరిధి తాసేరుబయలు గ్రామానికి చెందిన గర్భిణి పాంగి ప్రియాంక (19)ను ఫీడర్ అంబులెన్స్ ద్వారా జి.మాడుగుల పీహెచ్సీకి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే నొప్పులు ప్రారంభమయ్యాయి. జి.మాడుగుల పంచాయతీ కొత్తూరు సమీపంలో పరిస్థితిని గమనించిన ఫీడర్ అంబులెన్స్ ఈఎంటి కె. మహేష్, ఆశా కార్యకర్తల సహకారంతో అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం నిర్వహించారు. పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. అనంతరం తల్లి, బిడ్డలను జి.మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. సమయానికి అంబులెన్స్ సేవలు అందడంతో ప్రాణాపాయం తప్పిందని కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఫీడర్ అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తత, ఆశా కార్యకర్తల సహకారం ప్రశంసనీయం అని స్థానికులు తెలిపారు.

## నూతన బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ను మర్యాదపూర్వకం కలిసిన మీడియా మిత్రులు



**శ్రీశైలం డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ నందు నూతన బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గంటా సుబ్బారావును ను నాడు పట్టణ పోలీస్ స్టేషన్ నందు మీడియా మిత్రులు అఖండ భూమి న్యూస్ రిపోర్టర్ జి మల్లారెడ్డి డి అచ్చయ్య, వార్త విలేఖరి,ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా అధ్యక్షుడు వై ఆశీర్వాదం,తదితరులు పాల్గొని,శాలువాతో ఘనంగా సత్కరించారు..

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్ర



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా అన్నవరం సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించి నర్సీపట్నం నియోజకవర్గం లో గల ప్రజలు రైతులు మహిళలు బహుజన అన్ని వర్గాల వారు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారి ఆశీస్సులు పొంది స్వామి ప్రసాదం స్వీకరించి వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన పూజలలో వేదమంత్రాలతో పూజించబడిన పూజలో పాల్గొని ఆశీస్సులు పొందారు

## మామిడి నరసింహమూర్తి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ జన్మదినం సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు





**ప్రత్తిపాడు, డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ జన్మదినం సందర్భంగా ప్రత్తిపాడులో ఉన్న పాదాలమ్మ తల్లి ఆలయం వద్ద యువ నాయకుడు మామిడి నరసింహమూర్తి ప్రత్యేక పూజలు చేపట్టి శ్రీ శారదా వయో వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు తమ అభిమాన నేత పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని పండ్లు,దుప్పట్లు పంపిణీ చేశారు.అలాగే జాతీయ రహదారిపై నిరాశ్రయ వృద్ధులు పలువురికి పండ్లు,దుప్పట్లు మామిడి నరసింహమూర్తి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అభిమాన నేత,ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజల ఆరాధ్య దైవం, ప్రజా సేవకుడు పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఆయన ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతున్ని కోరుకున్నట్లు మామిడి నరసింహమూర్తి తెలిపారు.

## నందికొట్కూరు మున్సిపాలిటీ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు



**నందికొట్కూరు డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నూతన మున్సిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మునిసిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి కి. శాలువతో. సత్కరించి. పట్టణంలో సమస్యలతో కూడిన.వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది అనంతరం సిపిఐ (ఎంఎల్) పార్టీ. జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణంలో మంచినీరు డ్రైనేజీ వీధిలైట్లు రోడ్ల సమస్యలను పరిష్కరించాలని. అదేవిధంగా మార్కెట్ యార్డ్ నుండి జమ్మి చెట్టువరకు. రోడ్డు వేసి డివైడర్ ఏర్పాటు చేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకురాలు %ూ%.బిబి,ముర్తు.%ూ%.మణికుమారి,జాబి. కాటేపోగు .సామన్న. టి నరసింహులు. చిన్న శీలన్న, షేక్ అబ్దుల్ సలాం,లింగాల శ్రీనివాసులు, ఈ భాస్కర్ గౌడూ, మాజీ సర్పంచ్ ముచ్చుమరి శివన్న.ప్రజా సంఘాల నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజల అందరిపైనా ఉండాలి

**ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు**








**ప్రత్తిపాడు డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఆలయానికి వచ్చిన మాజీ మంత్రి, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం సతీమణి పద్మావతి,ముద్రగడ గిరిబాబులకు ఆలయ కమిటీ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పర్వదినాన పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలిరావడం స్వామివారిని దర్శించుకోవడం చూస్తుంటే రోజురోజుకు ప్రజల్లో భక్తి భావం పెరగడం శుభపరిణామన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పైనా ఉండాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్న కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు.ఆయన వెంట జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీశైలంబయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలం డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## ములగపూడి గ్రామంలో వైభవంగా గిరి ప్రదక్షణ మహోత్సవం







**రౌతులపూడి డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం ములగపూడి గ్రామంలో శ్రీ కోదండరాముడు కొలువైన రామగిరి పై గిరి ప్రదక్షణ మహోత్సవం వైభవంగా జరిగింది ఆలయ మెట్లు మార్గం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రదక్షణ మోహోత్సవాన్ని ప్రారంభించారు 1.5 కిలోమీటర్ల మేర ప్రదక్షిణ అనంతరం భక్తులు ఉత్తర ద్వారం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు ఏకశిలా పై సీతారాములు భక్తులకు దర్శించుకున్నారు వందలాదిగా తరలివచ్చిన భక్తులు కొండ చుట్టూ ప్రదక్షణలు చేశారు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో మార్గమంతా శ్రీరామ సంకీర్తనలతో మారుమోగింది శ్రీరామగిరి వాసుడు శ్రీరామచంద్రుడు దేవస్థానానికి పాదుకులు ఇచ్చిన దాతలు సామర్లకోట వస్తువులు కర్రీ సాయిబాబు కమల దంపతులు జ్ఞాపకార్థం వారి కుమారుడు కర్రి అప్పలరాజు సమర్పించారు గిరిప్రదక్షిణకు విచ్చేసిన భక్తులందరికీ ఆలయ కమిటీ వారు సకల సౌకర్యాలు కల్పించారు

# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు









**శ్రీశైలం డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగావాగ్దేవి నృత్యనికేతన్, కాకినాడ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, మూషికవాహన, ఆనందతాండవం, భో...శంభో, నమశ్శివాయతే, శంకరా శశిధరా, అర్ధనారీశ్వరం తదితర గీతాలకు మోహన, వాసంతి, మల్లేశ్వరి, భారతి, నిత్యశ్రీవల్లి, శ్రీనిధి,సంతోషి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## అల్లూరు శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు

భక్తులతో కిక్కిరిసిపోయిన ఆలయం





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం లోని అల్లూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థానము లో ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు పోటెత్తారు ఉదయం 4 గంటలు నుండే భక్తులు క్యూ లైన్ లో అత్యధిక సంఖ్యలో బారులు తీరారు క్యూకట్టారుజిఉదయం 5 గంటల నుండిఉత్తర ద్వార దర్శనంతో దక్షిణావృత శంఖు తీర్థాన్ని భక్తులకు ప్రత్యేకంగా అందజేసేలా ఆలయ చైర్మన్ పెనుమత్స రవి వర్మ ప్రతిష్ట ఏర్పాట్లు చేశారు ఈ ఉత్తర ద్వార దర్శనానికి దక్షిణావృత శంఖు తీర్థానికి భక్తులు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా బాపట్ల జిల్లాలోని కర్లపాలెం పిట్టలవాని పాలెం నిజాంపట్నం నగరం చెరుకుపల్లి మండలాల్లోని పరిసర గ్రామాల్లోని భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్ కౌంటర్లను ఆలయానికి ఇరువైపులా ఏర్పాట్లు ఆలయ నిర్వహణ అధికారి ఎం వి ఎస్ వర్మ ఏర్పాట్లు చేశారు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయి కిటకిటలు ఆడాయి పండుగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి తదితరులు ఉన్నారు.

## పోలీస్ హై సెక్యూరిటీ.. డ్రగ్స్, గంజాయి రవాణాపై విస్తృత తనిఖీలు

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు సహకరించాలి జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్





**సూర్యాపే, డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** డిసెంబర్ 31, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడంతో పాటు శాంతిభద్రతలు కాపాడే లక్ష్యంతో జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాలు, రద్దీ ప్రాంతాలు, ఫ్లైఓవర్లు, ప్రధాన వాణిజ్య సముదాయాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. బస్సులు, బస్సు నిలుపుదల ప్రాంగణాలు, దుకాణాలు, ప్రయాణికుల లగేజీ, అనుమానిత వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జిల్లా పోలీస్ హై సెక్యూరిటీ విభాగం ఈ తనిఖీల్లో పాల్గొంది. రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతున్న జాతీయ రహదారిపై ముఖ్య రవాణా కేంద్రంగా ఉన్న సూర్యాపేటలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయడం, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలను గుర్తించడం ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. గుర్తింపు లేని వ్యక్తులకు లాడ్జిల్లో వసతి కల్పించవద్దని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్ స్క్వాడ్, పేలుడు పదార్థాలను గుర్తించే డాగ్స్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీల్లో పాల్గొని బస్సులు, అనుమానిత వస్తువులు, ప్రయాణికుల బ్యాగులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ అశోక, ఆర్ఎస్ఐ అన్వర్ రెహమాన్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## జర్నలిస్టుల పాదయాత్రను జయప్రదం చేయాలి

టీఎస్ జేఏ అధ్యక్షులు – కందుకూరి యాదగిరి



**సూర్యాపేట, డిసెంబర్ 30, (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో పక్క ప్రెస్ క్లబ్ భవనం నిర్మించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 5 తారీకు సూర్యాపేట జిల్లా కేంద్రం కోర్టు భవనము నుండి కొత్త బస్టాండ్ వరకు నిర్వహించబోయే పాదయాత్రను జయప్రదం చేయాలని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అసోసియేషన్ నాయకులతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంతో చరిత్ర కలిగిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు నిలువ నీడ లేకపోవడం విచారకరం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాత మిర్చి యార్డులో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. తమ పాదయాత్రకు మద్దతు తెలపాల్సిందిగా ఇతర జర్నలిస్టు యూనియన్ లను కోరారు. సమస్యలు పరిష్కరించుకునేందుకు యూనియన్లకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దుస్స చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దేశ గాని వెంకట్ గౌడ్, సూర్యాపేట నియోజకవర్గం నాయకులు తాప్సి అనిల్, అసోసియేషన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## రైతాంగానికి సరిపడా యూరియా అందుబాటులో ఉంది

యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు....

మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్....




**ఆలేరు డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుత వర్షాకాల సీజన్లో రైతాంగానికి సరిపడా యూరియా ఎరువుల దుకాణాలలో అందుబాటులో ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు ఆయన ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన అనంతరం ఎరువుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువుల దుకాణాలలో ప్రతిరోజు యూరియా అమ్మకాలు ఈపాస్ మిషన్ ద్వారానే జరగాలని నిర్వాహకులను ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. సూర్య సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. మండలంలోని కో-ఆపరేటివ్ సొసైటీలు, ప్రైవేటు డీలర్ల దగ్గర మొత్తం 45 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని చెప్పారు. రైతులు ఎరువులను సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే వాడాలని, అధిక మోతాదులో వాడడం వలన పంట పొలాలకు చీడపీడల సమస్య అధికం అవుతుందని వివరించారు. పంటకు కావలసిన ఎరువులను ఒకేసారి కాకుండా మూడు దఫాలుగా వేసుకోవడం వల్ల అధిక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల దుకాణాల నిర్వహకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు....

## ఆకాశం నుండే నేరుగా ఇంటికి సరఫరా



**ఆలేరు డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** అమెరికా దేశంలోని డల్లాస్ లో జీప్ లైన్ డ్రోన్ డెలివరీ సేవలు పలువురిని ఆశ్చర్యపరుస్తున్నాయి. ట్రాఫిక్ తో సంబంధం లేకుండా నిమిషాల్లోనే ఆహారం, మందులను ఆర్డర్ చేసిన వారి ఇళ్ళకు చేరుస్తున్నాయి. డ్రోన్ నేరుగా లొకేషన్ కు వచ్చి తాడు సహాయంతో పార్సిల్ను కిందకు దించుతున్న వీడియో తాజాగా సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతుంది. అత్యంత వేగంగా, సురక్షితంగా అందే ఈ హైటెక్ సేవలు మన దేశం కూడా వస్తే ఎలా ఉంటుందో అని పలువురు చర్చించుకుంటున్నారు....

## మిల్లంపల్లి,కాశి కుంట తండా గ్రామాలలో పొలం పిలుస్తుంది







**యర్రగొండపాలెం డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని మిల్లంపల్లి,కాశి కుంట తండా గ్రామాలలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ ఈ రబీ లో పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తన మొక్కజొన్న సాగు చేయడం జరిగింది. విత్తన మొక్కజొన్న సాగుచేసిన రైతులందరూ తప్పనిసరిగా ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కురిసిన తుఫాన్ వలన భూగర్భ జలాలు పెరిగి నీరు తగినంత అందుబాటులో ఉన్నందున రైతులందరూ డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలని సూచించారు.అనంతరం రైతులతో కలిసి సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను పరిశీలించారు. మొక్క జొన్న పంటలో కత్తెర పురుగు గమనించడం జరిగింది. మొక్కజొన్న విత్తనాలను ఫోర్టెంజా డియో మందును నాలుగు మిల్లీలీటర్లు ఒక కేజీ విత్తనానికి కలిపి విత్తినట్లయితే కత్తెర పురుగును రాకుండా నివారించవచ్చు. కత్తెర పురుగు ఉధృతి ఎక్కువ అయినట్లయితే ఇమమెక్టిన్ బెంజోఏట్ 5%ూ+% అనే మందును ఒక ఎకరానికి 80 గ్రాములు పిచికారి చేయాలి. విషపు ఎరలను వాడుట ద్వారా కత్తెర పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు. మొక్కజొన్న పంటలు ఎక్కువగా జింక్ లోపం గమనించడం జరిగింది దీని నివారణకు జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని రెండు గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. కంది పంట పూత దశలో ఉంది. ఈ సంవత్సరం అనుకూల వర్షపాతం వలన కంది పంట ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంది. కంది పంటలో పూతరాలడం గమనించడం జరిగింది. దీని నివారణకు ప్లానోఫిక్స్ అనే మందును 0.5 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు. ప్రభుత్వం వారు కనీస మద్దతు ధరకు కందులు కొనుగోలు చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్






**ఆలేరు డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రముఖ పుణ్యక్షేత్రంలో వైకుంఠ ఏకాదశి వేడుకల్లో, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ లు పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు ఉత్తర ద్వారా దర్శనం ఇవ్వగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5:30 నిమిషాలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శనం ఇవ్వగా బీర్ల అయిలయ్య, భక్తులతో కలసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రతిష్టామూర్తులను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేయాగ, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం వైకుంఠ ఏకాదశి పండుగను పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర్ణగిరి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. ముందుగా జల నారాయణ స్వామిని కోనేటి లో దర్శించుకున్నారు. అనంతరం ఉత్తర ద్వారం నుండి ఆలయంలోకి ప్రవేశించి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆ తర్వాత ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు, స్వామి వారి చిత్రపటం తో పాటు లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం రాజపేట మండలంలోని పాముకుంట గ్రామంలోని పంద్రెండు పడగల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకల్లో భాగంగా ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, పురాతన స్వయంభు పంద్రెండు పడగల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో తెలంగాణ రాష్ట్ర, ఆలేరు నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ....

మండల కార్యదర్శి నరేష్...



**ఆలేరు డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** నిరంతరం విద్యార్థి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) విద్యార్థి ఉద్యమాల వేగుచుక్కగా ముందుకు సాగుతుందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్ విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ పేరు చెబితేనే విద్యార్థి ఉద్యమాల దిక్సూచిగా దేశవ్యాప్తంగా పేరు సంపాదించిందని అన్నారు. నిజమైన స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాల కోసం 56 సంవత్సరాల నుండి విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ, దేశంలో ఎస్ఎఫ్ఐ ప్రత్యేక స్థానం పొంది, సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికలలో ఘనవిజయం సాధిస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. ఎంతోమంది రాజకీయ నాయకుల పుట్టినిల్లుగా ఎస్ఎఫ్ఐ ని భావిస్తారని చెప్పారు. పాలక ప్రభుత్వాలు ప్రవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై నిరంతరం విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ, విద్యార్థి హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మామిడాల సంపత్, కుమార్, రాజేష్, విక్రమ్, రాజు, వెంకటేష్, రామ్ చరణ్, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

## రేపిస్టు కూతురుగా తనపై ప్రపంచం ముద్రవేసింది



**లక్నో డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** ప్రపంచం తనను ఓ రేపిస్టు కూతురుగా చూస్తుందని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఉన్న అత్యాచారం కేసు నిందితుడు, బిజెపి మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సింగార్ కుమార్తె ఇషితా సెంగార్ రాసిన లేక ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. తన తండ్రిపై ఉన్న ఆరోపణల కారణంగా తమ కుటుంబాన్ని సమాజం చూస్తున్న విధానంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రపంచం తనను కేవలం ఒక రేపిస్టు కూతురుగా మాత్రమే ముద్ర వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తనను మానసికంగా కృంగదీస్తోందని వాపోయారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న నమ్మకంతో నిశ్శబ్దంగా ఉన్నానని చెప్పారు....

## ఫర్టిలైజర్ షాప్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని మౌనిక ఫర్టిలైజర్ షాప్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాప్‌లోని ఎరువుల నిల్వలు, అమ్మకాలు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని షాప్ నిర్వాహకులను ఆదేశించారు. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు, ధరల పట్టిక, జిల్లా , రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, తహసిల్దార్ రేణుక , %ూజుూ% రాజలింగం, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలలో పాల్గొన్న గొంగిడి దంపతులు



**రాజపేట డిసెంబర్ 30.(అఖండభూమి న్యూస్):** ముక్కోటి ( వైకుంఠ ) ఏకాదశి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని పాముకుంట గ్రామంలో గల తెలంగాణ ఏకైక ఉత్తర ద్వార పంద్రెండు పడగల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారిని మంగళవారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సట్టు తిరుమలేశ్, రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్, ముళ్లగూడెం సర్పంచ్ బాలరాజు రెడ్డి, నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, ప్రభాకర్ రెడ్డి, రంగ శ్రీరాములు, బద్ది దేవుల నాయక్, మాజీ సర్పంచ్ దేవి రాములు, రాణి లక్ష్మణ్ నాయక్, కటకం చిన్న వెంకటేష్, పొట్టబత్తిని మల్లికార్జున్, రెడ్డబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు....

## కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ ను సస్పెండ్ చేస్తున్నాం

– కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం



**పినపాక, డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా పినపాక మాజీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం తెలియజేశారు. మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చినట్లుగా తేలడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేయాలని ఎవరు చూసినా,వెన్నుపోటు రాజకీయాలు చేసిన ఎంతటి వారైనా వేటు తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని దానికి తానే నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తను మండల అధ్యక్షుడు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు.ధన ప్రలోభాలకు కాంగ్రెస్ పార్టీ భయపడదని కార్యకర్తలకు అండగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పినపాక సర్పంచ్ అలివేలు,ఉప సర్పంచ్ బోడ తిరుపతి,కాంగ్రెస్ నాయకులు సీతయ్య,స్వతంత్ర రెడ్డి,యాకూబ్ పాషా,నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు కోడి రెక్కల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు కొనసాగించాలి

జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** దేశంలో మహాత్మా గాంధీ పేరుతో అమలులో ఉన్న ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని దేశంలోని పేదలు, కూలీలు, గ్రామీణ ప్రజలకు జీవనాధారం కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+ూ%) కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ఉపాధి కల్పించాలనే 2005లో పథకాన్ని తీసుకువచ్చిందని ఆయన అన్నారు ఉపాధి హామీ చారిత్రక సంక్షేమ పథకమని గాంధీజీ పేరు తీసేయడం ద్వారా ఆయన ఆశయాలను, త్యాగాలను తుంగలో తొక్కే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేయడం సరికాదన్నారు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ఇదే నిదర్శనమన్నారు గతంలో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి 90 శాతం నిధులు ఇస్తుండగా, కొత్త చట్టంతో 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం ఇస్తుందని 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని అనడం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడవడమేనన్నారు నిధులు తగ్గించడం,పేరును మార్చే ప్రయత్నం సరికాదని గాంధీజీ ఆశయాలే దేశానికి మార్గదర్శకమని, ఉపాధి హామీ పథకానికి యధావిధిగా గాంధీ పేరు కొనసాగించాలని ఆయన కోరారు.

# రైతులను అరగోస పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సలహాలు ఉద్యమాలకు

సిద్ధమవుతున్న ప్రజలు....

మాజీ ఎమ్మెల్యే గొంగిడి వెల్లడి...





**రాజపేట డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రైతులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ పాలన కొనసాగిస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కేంద్రంలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతుల పట్ల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన అక్షయపాత్రలో ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం రైతులను అడుగడుగున మోసం చేస్తుందని మండిపడ్డారు. ప్రజలను మంచిస్తున్న ప్రజా పాలన అని ఆమె ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. నాలుగు రోజులు పడి కాపులు కాసిన ఒక యూరియా భర్త కూడా రైతులకు లభించడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 1200 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఆ కుటుంబాల వసురు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కలుగుతుందని శాపనార్థం పెట్టారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో 50% సర్పంచ్ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోగా, వచ్చే పార్టీల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బొంద పెడతారని జోష్యం చెప్పారు. రాజపేట మండలంలో గతంలో మంజూరు అయిన పనులను చేయకుండా జాప్యం చేయడం సమంజసం కాదని అన్నారు. ఆరు నెలల్లో సాగునీరు అందిస్తానని చెప్పిన ప్రస్తుత ఎమ్మెల్యే ఐలయ్య రెండు సంవత్సరాలు దాటిన పట్టించుకోకపోవడం రైతుల పట్ల ఉన్న కపట ప్రేమ తెలుస్తోందని ఆరోపించారు. రైతులను ఇబ్బంది పెట్టి, వారి అవసరాల నుండి తప్పించుకునే సాంకేతికతను ప్రభుత్వం అమల్లోకి తీసుకురావడం మూర?త్వం అని మండిపడ్డారు. ప్రజా సమస్యల పట్ల రాజపేటలో త్వరలో ప్రజా ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ప్రజా సమస్యలను తీర్చలేక చేతులు కట్టుకుని నిలిచారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ సర్పంచులు నిత్యం పోరాటం చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, నాయకులు ఎర్రగోకుల జస్వంత్, పట్టణ అధ్యక్షులు బెడితే వీరేశం, సర్పంచులు పల్లె సంతోష్ గౌడ్, బొడ్డు భాస్కర్, జిన్నపల్లి బాలరాజు రెడ్డి, నాయకులు మంత్రాల సుమన్, కటకం వెంకటేష్, రాణి, దేవి, రెడ్డబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు....

# యువజన కాంగ్రెస్ ను గ్రామస్థాయిలో పటిష్టం చేయాలి...!






నామినేటెడ్ పోస్టులలో యువజన కాంగ్రెస్ కు ప్రాధాన్యత

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి

యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నుండి సర్పంచ్ లు,వార్డు సభ్యులు గా గెలుపొందిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు సన్మానం

**నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** గ్రామస్థాయిలో కాంగ్రెస్ ను మరింత పటిష్టం చేయడానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలంతా కృషి చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు..నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని మనోరమ హొటల్‌లో సోమవారం రాత్రి యువజన కాంగ్రెస్ జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం మరియు గ్రామపంచాయితీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ తరపున పోటీ చేసిన అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో యువజన కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.గ్రామ సర్పంచిగా గెలుపొందిన యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు..నామినేటెడ్ పోస్టులలో యువజన కాంగ్రెస్ కు సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాడని అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన కాంగ్రెస్ కార్యదర్శి %డ% తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ కె.ఆర్.భవ్య,ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు %డ% నల్లగొండ జిల్లా ఇంచార్జులు దుబ్బాక చంద్రిక,పాలడుగు నాగార్జున, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పెద్దగోని మౌనిక, రాష్ట్ర కార్యదర్శి కొర్ర గౌతమి,నల్లగొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి కార్తీక్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బనబోయిన రామకృష్ణ,నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏనుగు రఘుమా రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు మల్రెడ్డి భానుచందర్ రెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు అజహరుద్దీన్, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని అన్ని మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ సందర్భంగా సమావేశంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు ఐవైసీ యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు..

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

-కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. భీంగల్, ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయాలను కలెక్టర్ మంగళవారం వేర్వేరుగా సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై కమిషనర్లు, ఇతర అధికారులతో సమీక్షలు నిర్వహించారు. షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 10న తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు.ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి, శిక్షణ తరగతుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని హితవు పలికారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉన్నందున, పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమీక్షా సమావేశాలలో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ శ్రావణి, భీంగల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, భీంగల్ తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా మెరుగుపడింది



-మూడున్నర గంటల వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నారు..

-ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయని విద్యుత్ అధికారులకు

ఫోన్ అవసరమా..?

-రైతులు ఈగ గంగాధర్, నక్కల భూమేష్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలో వ్యవసాయానికి 13 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని గోవింద్ పెట్ రైతు ఈగ గంగాధర్, డొంకేశ్వర్ రైతు నక్కల భూమేష్ లు ఈనెల 26న ఆర్మూర్లో విలేకరుల సమావేశంలో చెప్పారు. దీంతో అధికారులు స్పందించి గతంలో వేకువజామున 3 గంటల నుంచి మరుసటి రోజు సాయంత్రం 4 గంటల వరకు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా జరిగేది. 13 గంటల పాటు విద్యుత్ సరఫరాతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. అధికారులు స్పందించి అర్ధరాత్రి 12 గంటల నుంచి మరుసటి రోజు సాయంత్రం నాలుగున్నర గంటల వరకు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. రైతుల విద్యుత్తు కష్టాలను బీఆర్ఎస్ నాయకులు చెప్పడంతో అధికారులు అదనంగా మూడున్నర గంటల పాటు కరెంటు ను సరఫరా చేస్తున్నారని రైతులు చెప్పారు. అయితే నందిపేట్, డొంకేశ్వర్ మండలాలలో విద్యుత్తు లోవోల్టేజీ ఉందని వివరించారు. విద్యుత్ అధికారులు లోవోల్టేజీ లేకుండా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. ఎప్పటి మాదిరిగా కాకుండా మూడున్నర గంటల పాటు అదనంగా విద్యుత్ సరఫరా జరగడంతో వ్యవసాయానికి మేలు జరుగుతుందని అంటున్నారు.

**ఫోన్ లిఫ్ట్ చేయని విద్యుత్ అధికారులకు ఫోన్ అవసరమా**

ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ పరిధిలో విద్యుత్ సమస్యలపై ఏఈ మౌనిక, ఏడిఈ శ్రీనివాస్ కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయలేదు. విద్యుత్ సమస్యలపై ఫోన్ చేస్తే వీరు లిఫ్ట్ చేయరని పలువురు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా విషయమై పెర్కిట్ ఏడిఈ, ఏఈలకు ఫోన్ చేయగా వారు ఫోన్ లిఫ్ట్ చేయలేదు. అత్యవసర సమాచారం కోసం ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకుండా సమాధానాలు చెప్పడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఫోన్ లిఫ్ట్ చేయని ప్రభుత్వ ఉద్యోగులకు ఫోన్ అవసరమా అని ప్రశ్నిస్తున్నారు.

## తెలంగాణలో రాత్రి 12 వరకు మద్యం అమ్మకాలు..





**డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** 1 గంటల వరకు బార్లు, క్లబ్‌లతో పాటుగా ఈవెంట్లు నిర్వహించేందుకు అనుమతి. న్యూఇయర్ వేడుకల సందర్భంగా.. మద్యం అమ్మకాలపై తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రత్యేక జీవో జారీ చేసింది. డిసెంబర్ 31 సందర్భంగా.. రేపు అర్ధరాత్రి 12 దాకా మద్యం అమ్మకాల నిర్వహణకు వైన్స్ దుకాణాలకు అనుమతి ఇస్తున్నట్లు అందులో పేర్కొంది. అలాగే.. బార్లు, క్లబ్‌లతో పాటుగా ఈవెంట్లు నిర్వహించేందుకు అనుమతి తీసుకున్నవారికి అర్ధరాత్రి 1.గం. దాకా మద్యం అమ్మకానికి అనుమతి ఇచ్చింది. రాష్ట్రంలో నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా మద్యం అమ్మకాలకు ఇదివరకే ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కొత్త ఏడాది వేడుకలకు మద్యం అమ్మకాలపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక జీవో ఇవ్వడంతో పాటు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ నేతృత్వంలో ఇవాళ, రేపు ప్రత్యేక తనిఖీలు నిర్వహించనుంది.మరోవైపు.. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసుల శాఖ అప్రమత్తమైంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తోంది. రోడ్లపై ద్విచక్ర వాహనాలతో హంగామా చేస్తే కేసు నమోదు తప్పదని పేర్కొంది.

## మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా సత్యనారాయణ



**యాదగిరిగుట్ట డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా మండలంలోని మల్లాపురం గ్రామ సర్పంచ్ మంగ సత్యనారాయణ మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో మండలంలోని సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన ఎన్నికకు సహకరించిన సర్పంచులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు....

# అమృతం ప్రియతమ నాయకుడి విగ్రహాలకు పాలాభిషేకాలంట



**డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** దొంగ స్వాముల పాదములకు పాలాభిషేకాలంట పాల్లేక ఆకలితో అలమటించే శిశువుల రోదనలు మరిచిపోయినారా ఆకలితో అలమటిస్తు కాటికి కాలు చాపినవృద్ధ రోగులను మరిచిపోయినారా ఆయువు నిలబట్టాల్సిన క్షీరం ఆవిరై పోతుంటె గోమాత పడిన బాధ మరిచిపోయినారా లేగదూడల కడుపు కొట్టి పితికిన పాలను హీరో పోస్టర్లకి అభిషేకాలు చేస్తూ దూడల అరుపులు మరిచిపోయినారా ఎంతోమంది ప్రాణాలు కాపాడే అమృతాన్ని వృధా కాకుండా చూడాలని కోరుకుంటూ రచన మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణా రాష్ట్రం చరవాణి 9347042218

## టీజీఎస్పీడీసీఎల్ ఉపాధ్యక్షునిగా ఐలయ్య నియామకం



**ఆలేరు డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని ఐఎన్టియుసి 327 యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ఈ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కురంపాక గ్రామానికి చెందిన మోత్కూరి ఐలయ్యను టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇనుగాల శేఖర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు సురేష్, కార్యదర్శి భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డివిజన్ అధ్యక్షులు గ్యార నర్సింగ్ రావు, కార్యదర్శి రాపోలు రామచంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## గొర్రెలు, మేకలకు ప్రభుత్వ ఉచిత నట్టల మందు పంపిణీ





**యాదగిరిగుట్ట డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆల్ యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామంలో గత రెండు సంవత్సరాల నుండి గొర్రెలకు, మేకలకు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వవలసిన నటల మందు ఇవ్వలేదని పశు వైద్య అధికారి డాక్టర్ ప్రగతి దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఆమె మంగళవారం నాడు గ్రామంలోని గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు కర్రె మల్లేష్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు చంద్రశేఖర్ లు మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా కలెక్టర్లకు, సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేసి, గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేయాలని అనేకసార్లు విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. గొర్రెలకు పురుగు మందు కూడా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మానుపాటి ఎల్లయ్య, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు కర్రె బిక్షపతి, రాములు, జట్ట వెంకటయ్య, గౌడ యాదయ్య, కర్రె మధు పాండు, కర్రెపుల్లోల సిద్ధులు, కర్రె రాజశేఖర్, మోటే హరిబాబు, కర్రె బీరప్ప, మోటే అంజయ్య, శ్రీశైలం, పశు వైద్య సిబ్బంది రేణుక, గోపాలమిత్ర పి రాములు, గొర్రెల మేకల పెంపకం దారులు, తదితరులు పాల్గొన్నారు....

## ఖరీఫ్ ధాన్యం సేకరణ పూర్తి 3.27 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు




**సూర్యాపేట, డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం ఖరీఫ్ ధాన్యం సేకరణను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. 62887 మంది రైతుల నుంచి మొత్తం 3,27,579.280 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో 2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు గాను ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మెప్మా, ఎఫ్‌పీఓల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 348 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుల నుంచి 2,27,320.560 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 1,00,258.720 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కలిపి మొత్తం 3,27,579.280 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు మద్దతు ధర కింద రూ.782.59 కోట్లను చెల్లించగా, బోనస్ కింద మరో రూ.113.65 కోట్లను చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు పూర్తికావడంలో సహకరించిన సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, ఎస్‌హెచ్‌జీలు, మెప్మా, పీఏసీఎస్ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

## రెండవ రోజు కొనసాగిన వార్డుల పరిశుభ్రత కార్యక్రమం



**ఆలేరు డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపును ఆదర్శంగా తీసుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో సోమవారం నుండి చేపట్టిన వార్డుల పరిశుభ్రత కార్యక్రమం మంగళవారం నాడు రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి అంటే మనం ఎదగడం కాదు, అధికారాన్ని చలాయించడానికి ప్రజలు అప్పజెప్పలేదు అని గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు అన్నారు. గ్రామాన్ని అభివృద్ధిలోకి తీసుకురావడానికి, గ్రామంలోని ప్రతి వీధి శుభ్రపరచడం గ్రామపంచాయతీ పాలకవర్గ లక్ష్యం అని చెప్పారు. పాలకవర్గం అని అనుకోకుండా పారిశుధ్య కార్మికులతో కలిసి గ్రామానికి శు భ్రపరచడంలో మేము సైతం అంటూ ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నూతన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు చేస్తున్న కృషిని అభినందించారు.

## ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆకాంక్ష యాదవ్



**భువనగిరి డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మొదటి ఎస్పీగా ఆకాంక్ష యాదవ్ మంగళవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి భువనగిరి జోన్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా జిల్లా ఏర్పాటు అయింది. ఇప్పటివరకు డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన ఆకాంక్ష యాదవ్ ఎస్పీగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు....

## వెల్మల్ లో బెల్ట్ షాప్-చికెన్ సెంటర్లకు విడిసి వేలంపాట

-బెల్ట్ షాపుకు 2 లక్షల 85వేలు, చికెన్ సెంటర్లకు 3 లక్షల పదివేలు..

-చిల్లర సంఘం విడిసి ఇష్టరాజ్యం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం నందిపేట్ మండలంలోని వెల్మల్ గ్రామ విడిసి అంతా మేమేనని మా మాటే శాసనమని చిల్లర సంఘం విడిసి సభ్యులు బెల్ట్ షాపు, చికెన్ సెంటర్లకు బహిరంగంగా వేలంపాట వేసి లక్షలు రాబట్టారు. వెల్మల్ గ్రామంలో రెండు విడిసి సంఘాలు ఉన్నాయి. చిల్లర సంఘం విడిసి సభ్యులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులే ఆరోపిస్తున్నారు. ఈ వేలంపాటపై ఎక్సైజ్ శాఖ, పోలీసులు ఎలాంటి చర్యలు చేపడతారో చూడాల్సిందే. స్థానిక ఎన్నికల్లోను ఒక అభ్యర్థి నామినేషన్ వేయాలని తీర్మానం స్థానిక సంస్థల ఎన్నికల్లో చిల్లర సంఘం నుండి ఒక్కరే నామినేషన్ వేయాలని విడిసి సభ్యులు తీర్మానం చేయడంతో తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తుడు మాజీ వార్డు సభ్యుడు భోగ రాములు జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, ఎంపీడీవో, పోలీసులకు, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాడు.

## బార్ కౌన్సిల్ ఎలక్షన్ లో నామినేషన్ దాఖలు చేసిన : పి.గణేష్...!



**డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎలక్షన్ లోపోటీచేస్తున్న పి.గణేష్ అనే న్యాయవాది (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాది)తన యొక్క నామినేషన్ ఈరోజు దాఖలు చేయడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేను ప్రస్తుతము తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గవర్నమెంట్ లీడర్ గా పనిచేస్తున్నాను నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే ఇంకా న్యాయవాదుల సమస్యల పైన మరియు వారి యొక్క రక్షణ పైన నా వంతు కృషి చేస్తానని మాట్లాడుతూ నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క న్యాయవాదిని పేరుపేరునా కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు నల్గొండ జిల్లా నుంచి బరిగెల నగేష్, పోలే విష్ణు, శ్రీను, స్వాతి, శైలజ, మరియు తదితర న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..


## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి











**రాజపేట డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మంగళవారం వేకువ జాము నుండే ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఐదున్నర గంటలకు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్ఛర్ణమధ్య పుణ్య దంపతులు సాంప్రదాయ దిశలతో ప్రత్యేకంగా అలంకరించిన సప్త ద్వారాల గుండా ఆలయంలోకి ప్రవేశించి శ్రీ రాములవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవ విగ్రహాలకు భక్తజనులు పంచామృత అభిషేకాలు చేసిన అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి దళాలతో సహస్త్ర నామార్చనలు గావించారు. జై శ్రీమన్నారాయణ భక్త బృందం సహస్ర పారాయణ కార్యక్రమం చేపట్టారు. పల్లకిలో శ్రీ స్వామివారిని ఊరేగించి ప్రధాన వీధులలో నామస్మరణ చేస్తూ భజనలు చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ మండపం కు వెళ్లి భక్తులందరూ దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, వేద ఆశీర్వచనం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పచ్చని తోరణాలు, విద్యుత్ దీపాలు, పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. సప్త ద్వారాల గుండా శ్రీ స్వామి వారి దర్శనం ప్రత్యేక ఆకర్షణగా ఉండడంతో మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు....

## కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి కోరుతూ రామాగిరి రామాలయం నుండి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర...!




**నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కోరుతూ రామగిరి రామాలయం నుంచి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి దక్కాలని ఆకాంక్షిస్తూ,జనవరి 9వ తేదీన నల్లగొండ పట్టణంలోని రామగిరి దేవాలయం నుంచి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర నిర్వహించనున్నారు..ఈ పాదయాత్రను ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ మాజీ అధ్యక్షులు పెరిక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగనుంది,ప్రజల మనోభిలాషను దేవునికి విన్నవిస్తూ,ప్రజాసంక్షేమం కోసం ఈ కార్యక్రమం చేపట్టడం విశేషం..మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా,ముఖ్యంగా పేద ప్రజల విద్యా,ఆరోగ్య అవసరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపే వ్యక్తిగా గుర్తింపు పొందారు..ఆయనకు మంత్రి పదవి లభిస్తే జిల్లాలోని నిరుపేదలకు మరింత మేలు చేకూరుతుందని, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతాయని వెంకటేశ్వర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు,అందుకే ఆయనకు త్వరలోనే మంత్రి పదవి రావాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నామన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి బాలకృష్ణ,వంగూరి ప్రశాంత్, బద్దెల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. ప్రజల ఐక్యత, ఆశయబలం ఈ కార్యక్రమానికి ప్రధాన బలంగా నిలవనుంది...

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్...!



**నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య మాతృమూర్తి(తల్లి)కొండేటి ముత్తమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్గొండ పార్లమెంటు సభ్యులు ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి,నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత,నల్గొండ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై క్యాంప్‌ను అధికారికంగా ప్రారంభించి,ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తమ సందేశంలో పేర్కొన్నారు..ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు



**సూర్యాపేట, డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర ముఖం ద్వారా ఏర్పాటు చేసిన మండపంపై స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గండూరి రమేష్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానం చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకురుశెట్టి చంద్రశేఖర్, గడ్డం వెంకన్న, చెరుకు రాము, కోడి శివ, నాగేల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### జిల్లా కార్యదర్శి బట్టుపల్లి పిలుపు..



**ఆలేరు డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ మహాసభలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బంటుపల్లి అనురాధ మహిళలోకానికి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని కాటమయ్య నగర్ లో మహిళలతో కలిసి జాతీయ మహాసభల సందర్భంగా ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు రోజులపాటు జరిగే ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించి, భవిష్యత్తు కార్యచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మహాసభల విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించి, మహాసభలు విజయవంతం అయ్యేందుకు సహకరించాలని కోరారు. జాతీయ సంఘమైన హరిద్వా మహిళల సమాన హక్కులను కాపాడుకునేందుకు అనేక ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. మహిళలకు విద్య, బాల్య వివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం, వరకట్నం వేధింపుల నిరోధకానికి ఐపిసి 498 ఏ సెక్షన్ ల కోసం కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్ల ఏర్పాటు కోసం అనేక పోరాటాలు చేసిందని వివరించారు. గృహహింస నిరోధక చట్టం, స్థానిక సంస్థల్లో 50% రిజర్వేషన్లు తదితర మహత్తరమైన పోరాటాలు నిర్వహించి, విజయం సాధించిందని తెలిపారు. రాష్ట్రంలో చీప్ లిక్కర్ ప్రవేశపెట్టడానికి వ్యతిరేకిస్తూ పోరాడి నిలువరించిందని చెప్పారు. లక్షల సంఖ్యలలో ఉన్న ఇంటి పని వారిని సంఘటితపరిచి, స్నేహ ఇంటి పని వారుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి, కనీస వేతన చట్టం సాధించి, పని హక్కు, ఆహార భద్రత, ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం చేయాలనే తదితర అంశాలపై వేలాది మంది మహిళలను సంఘటిత పరిచి, హక్కులను సాధించుకుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న అన్ని వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ముందుండి పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు అయిలి చంద్రకళ, మోరిగాడి స్వరూప, ఘనగాని భాగ్యమ్మ, దుదుక ఉమా, మొరిగాడి రాజమ్మ, తడవేరుగు ఉమ, బేతి పద్మ, ఎలగందుల పద్మ, వెంగల్దాస్ సత్యలక్ష్మి, మోరిగాడి లత, తదితరులు పాల్గొన్నారు....

# జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించండి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు టి యు డబ్ల్యూ జే (హెచ్ 143) విజ్ఞప్తి







**యాదగిరిగుట్ట డిసెంబర్ 30.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల కోసం తీసుకువచ్చిన 252 జీవో సవరణకు కృషి చేయాలని కోరుతూ టియుడబ్ల్యూజే (హెచ్ 143) జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణలు మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 252 ను సవరించి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రస్తుత శాసనసభలో తన గలాన్ని వినిపించి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 వల్ల రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13 వేల మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న నిబంధనల ప్రకారమే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసేలా జీవోను సవరించాలని కోరారు. ముఖ్యంగా ఫీల్డ్ జర్నలిస్టులతో పాటు డెస్క్ జర్నలిస్టులకు కూడా ఒకే రకమైన కార్డులు ఇవ్వాలని అన్నారు, అక్రిడిటేషన్ల జారీలో విధిస్తున్న కోతలను వెంటనే తొలగించేందుకు శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులకు న్యాయం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ?ఆలేరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ, ఇప్పటివరకు స్థలాలను చూపించలేదని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ?జర్నలిస్టుల విన్నపాలపై ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే బొమ్మలరామారం మండల విలేకరులకు స్థలాలు కేటాయించామని తెలిపారు, మిగతా మండలాల జర్నలిస్టులకు కూడా త్వరలోనే స్థలాల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. జీవో 252 సవరణ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అసెంబ్లీ వేదికగా జర్నలిస్టుల సమస్యలపై ఖచ్చితంగా గళం వినిపిస్తానని భరోసా ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బూడిద శ్రీహరి ఆంధ్రజ్యోతి, కేతావత్ తిరుపతి నాయక్ మన తెలంగాణ, సొల్లేటి గోవర్ధనాచారి విజయ క్రాంతి, చెన్నోజు శేఖర్ ప్రజాపక్షం, బబ్బూరి గిరి గౌడ్, బబ్బూరి రంజిత్, చిన్నం బాలరాజు, పాండురాజు కమలాకర్, బానోతు చక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు....

# ఆంగ్ల నూతన సంవత్సరం ఎ లా ఉండాలి , మన ఆలోచన లు ఏ విధంగా ఉండాలి..?

### కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆంగ్ల నూతన సంవత్సరం అనేది ప్రతి సంవత్సరం జన వరి 1 ప్రపంచవ్యాప్తంగా జరు పుకునే ముఖ్యమైన రోజు పా త సమాచారం వీడ్కోలు పలికి కొత్త ఆశలు కొత్త సంకల్పలతో ముందుకు సాగేందుకుఈరోజు ప్రతి ఒక్కరికి ఒక కొత్తఆరంభం లా ఉంటుంది. నూతన సంవ త్సరం మనం ఎలా ఉండాలి? మన ఆలోచనలు ఏ విధంగా ఉండాలి. కేవలం సంబరాలకు మాత్రమే కాకుండా మన జీవ న విధానాన్ని మెరుగుపరుచు కునే అవకాశం కలిగించాలి. గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకొని మంచి అల వాట్లు పెంపొందించుకోవాలి. సమయం విలువను గుర్తించి క్రమశిక్షణతో బాధ్యతతో జీవిం చాలని ఆలోచనలు అందరికీ ఉండాలి . ప్రతి ఒక్కరికి మంచి చేయాలని,సమాజానికి ఉప యోగపడే పనులు చేయాలని భావించి నూతన సంవత్స రా న్ని ప్రారంభిస్తే అది విజయవం తమై సానుకూల ఫలితాలను ఇస్తుంది.విద్యార్థుల లక్ష్యాలు వారి జీవితంకు చాలా ప్రాము ఖ్యత కలిగినది. వారుఈసంవ త్సరంలో చదువులో మెరుగైన ఫలితాలు సాధించాలని లక్ష్యా న్ని పెట్టుకుంటారు. రోజు సమ య పాలనలో చదవడం పోటీ పరీక్షలకు సిద్ధమవడం నైపు ణ్యాలను అభివృద్ధి చేసుకోవ డం వంటి లక్ష్యాలు ముఖ్యమై నవి. అలాగే క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసం పై దృష్టి పెట్టి మంచి పౌరులుగా మారాలని సంకల్పంతో విద్యార్థులుఉండా లి.సాధారణ ప్రజల నూతన సంవత్సరాన్ని కుటుంబ సభ్య లు స్నేహితులతో కలిసి ఆనం దంగా స్వాగతిస్తారు. ఈ సంవ త్సరంలో ఆరోగ్యం బాగుండా లి. ఆర్థిక స్థిరత్వం రావాలి. కుటుంబంలో శాంతి, సుఖశాం తులు ఉండాలని ఆశలు ప్రజ ల ఆలోచనలుఉంటాయి.కొంద రు చెడు అలవాట్లను విడిచి పెట్టి మంచి మార్గంలో నడవా లనినిర్ణయించుకుంటారు.దేశా భివృద్ధిలో భాగస్తులు కావాలి. స్నేహితులు బంధువుల తో ఆనందంగా గడపాలి.ఆంగ్ల నూతన సంవత్సరం మన జీ వితానికి ఒకకొత్తదిశనుచూపిం చే అవకాశం ఈ సంవత్సరం. వ్యక్తిగతంగా మాత్రమే కాకుం డా సమాజపరంగా కూడాఆలో చించాలి. దేశానికి ఉపయోగ పడేలా లక్ష్యాలుపెట్టుకొనిముం దు సాగితే నిజమైన నూతన సంవత్సర సార్థకత అందుతుం ది.మంచి ఆలోచనలు కష్టపడి పని చేయాలని సంకల్పంతో నూతనసంవత్సరాన్నిస్వాగతిద్దాం. గతంలోని అపజయా లని సమీక్షించుకొని విజయాల వైపు అన్ని రంగాల వారుఅడు గులు వేయాలి.పర్యావరణపరి రక్షణచెట్లునాటడంమతఘర్షణ లను వదిలిపెట్టి మానవు లంతా ఒకటే అనే భావనతో అందరం కృషి చేయాలి. న్యూ ఇయర్ అంటే తాగడం తందా నలు ఆడటం, శాంతిభద్రతల కు విఘాతం క కలిగించడం కాదు.విష్ యూ హ్యాపీ న్యూ ఇయర్

# అక్రిడేషన్ జీవో 252లో సవరణలు చేయాలి


### మంత్రి పొంగులేటి కి జర్నలిస్టు సంఘాల అభ్యర్థన....

**హైదరాబాద్ డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం రూపొందించిన కొత్త మాదొక దర్శకాలతో జారీ చేసిన జీవో నెంబర్ 20052లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే విరహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంగళవారం నాడు సచివాలయంలో రాష్ట్ర రెవిన్యూ, సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవోపై చర్చించడంతోపాటు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా విరహత అలీ మాట్లాడుతూ ఇటీవల జరిగిన తమ సంఘం సభ్యుల ముఖ్య సమావేశం జీవో నెంబర్ 2502 ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవోలోని లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణ చేయాల్సిన అవసరాన్ని గుర్తించినట్లు మంత్రి శ్రీనివాస్ రెడ్డితో తెలిపారు. గతంలో అక్రిడేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని చెప్పారు. ప్రస్తుతం అలాకాకుండా బస్సు పాసులతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లకు, డెస్క్ జర్నలిస్టులు అనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డిస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవోను సవరించాలని కోరారు. కేబుల్ టీవీ ఛానల్స్ కు సంబంధించి జీవోలో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదర్ మండలంలో ప్రధాన డేట్ లైన్ గుర్తించి, వాటి ప్రకారం అక్రిడేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవోను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సబ్బ్రేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని అన్నారు. ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ చానల్స్కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాష కనుక, ఇతర భాషల సర్కులేషన్లతో, గ్రేడింగ్లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్కులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరీ కింద జిల్లా, మండల స్థాయిలో ఉర్దూ జర్నలిస్టులకు అక్కడేషన్ కార్డులు అందేలా జీవోలో సవరణలు చేయాలని కోరారు. వెటరన్, ఫ్రీ లాండ్స్ జర్నలిస్టులు అక్కడేషన్ కార్డులు పొందడానికి, జీవోలో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత సడలిస్తూ సవరించాలని మంత్రిని కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థన పై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులకు సమావేశాన్ని నిర్వహించి, లోటుపాట్లను సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కే శ్రీకాంత్ రెడ్డి, వి యాదగిరి, రాష్ట్ర నాయకులు ఏ రాజేష్, ఎండి గౌస్, హెచ్ యు జె అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, కార్యదర్శి అశోక్ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జీవో నెంబర్ 20052 పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం లిఖితపూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టియుడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం జర్నలిస్టు సంఘాల ప్రతినిధుల తో సమావేశాన్ని ఏర్పాటు చేసి, అభిప్రాయాలు స్వీకరిస్తామని హామీ ఇచ్చారు....

## కనుల విందుగా స్వామి

# వారి కళ్యాణం

డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్) : వేలాదిమంది భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం అలాగే దర్శనం చేసుకోలేని వారు అశేష జన వాహిని స్వామి వారి కళ్యాణానికి హాజరై కనుల విందుగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఈ కళ్యాణం ఆలయ ప్రధానార్చకులు మద్దిలేటి స్వామి, జ్వాలా చక్రవర్తి బృందముల సమక్షంలో ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారైన ఎం రామాంజనేయులు దంపతుల సమక్షంలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని నిర్వహించారు. వేద పండితుల సమక్షంలో వేదమంత్రాలు చదువుతూ స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని కనుల విందుగా నిర్వహిస్తూ అశేష జన వాహిని సమక్షంలో గోవింద నామ స్మరణతో మో గిస్తూ కళ్యాణాన్ని తిలకిస్తూ స్వామి అమ్మవార్లకు కృపకు పునీతులయ్యారు .అనంతరం వేలాదిమంది భక్తులకు దేవాదాయ సమక్షంలో ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి స్వామి అమ్మవార్ల రథోత్సవ కార్యక్రమం రంగాపురంలోని పురో వీధుల గుండా దాండియా ప్రోగ్రామ్ నిర్వహిస్తూ రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవం కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా, అలాగే ట్రాఫిక్ సమస్యలు ఇబ్బందులు జరగకుండా డోన్ డిఎస్పీ శ్రీనివాసులు, బేతంచర్ల సిఐ. డి వెంకటేశ్వరరావు సమక్షంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. టోల్గేట్ సమీపంలో ట్రాఫిక్ జామ్ కావడంతో డిఎస్పి శ్రీనివాసులు స్వయంగా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. ఎందుకు ఆయనకు భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఎన్నడు లేని విధంగా వేలాది భక్తులకు దర్శనం చేసుకునే క్యూలైన్లు ఏర్పాటు చేసి, అలాగే స్వామి అమ్మవార్ల కళ్యాణ వేదికను ఎంతో అందంగా తీర్చిదిద్దినందుకు, భక్తులకు అన్నదాన సౌకర్యాలు కల్పించినందుకు ఆలయ ఉప కమిషనర్ రామాంజనేయలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# కిక్కిరిసిన మద్దిలేటయ్య క్షేత్రం

## కనులవిందుగా స్వామివారి కళ్యాణోత్సవం....

## హాజరైన అశేష జన వాహిని.....

## వేలాదిమంది భక్తులకు ఉత్తరద్వార దర్శనం.......

**బేతంచర్ల డిసెంబర్ 30 (అఖండ భూమి న్యూస్) :** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారాల వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం నందు గత మూడు రోజుల నుంచి జరుగుతున్న ముక్కోటి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. తెల్లవారుజామున 4: 30 నుండి భక్తులకు ఉత్తర ద్వార దర్శనము కల్పించారు. అనంతరం ఉదయం 11 గంటల నుండి స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం కనులవిందుగా నిర్వహించారు. అయితే ఈసారి గత రెండు మూడు సంవత్సరాల కంటే, ఈ సంవత్సరం భక్తులు దాదాపు 60 నుండి, 70 వేల మంది భక్తులు హాజరయ్యారు. మధ్యాహ్నము మూడు గంటలైనా ఆలయ ప్రాంగణమంతా కూడా వేలాదిమంది భక్తులతో కిక్కిరిసి భక్తులు సర్వదర్శనం చేసుకోవడానికి దాదాపు మూడు గంటల సమయం వేచి ఉండవలసి వచ్చింది. అలాగే ఎన్నడూ లేని విధంగా విఐపి దర్శనం క్యూలైన్లలో భక్తులు చాలా సమయం వేచి ఉండి దర్శనం చేసుకున్నారు.



## భారత్‌కు కొత్త సవాల్.. పిల్లల్లో చాపకింద నీరులా ఆ వ్యాధి.. నగరాల్లోని చిన్నారులపైనే పంజా

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.2 మిలియన్ల మంది (0-19 ఏళ్లలోపు) టైప్ 1 మధుమేహంతో సతమతమవుతుండగా, ఇందులో భారత్ వాటా గణనీయంగా ఉంది. దేశంలో ఈ పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. చిన్నపిల్లల్లో టైప్ 1 మధుమేహం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, దీనిపై అవగాహన, అందుబాటులో ఉన్న వనరులు ఇప్పటికీ పరిమితంగానే ఉన్నాయి. టైప్ 1 మధుమేహం అనేది ఒక స్వయం ప్రతిరక్షక వ్యాధి. దీనిలో ప్యాంక్రియాస్ చాలా తక్కువ లేదా అసలు ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. ఇది టైప్ 2 మధుమేహంలా జీవనశైలి కారకాలతో ముడిపడి ఉండదు. తరచుగా పిల్లలు, టీనేజర్స్‌లో ఇది బయటపడుతుంది. అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడీఎఫ్) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 0-19 సంవత్సరాల వయస్సు గల దాదాపు 1.2 మిలియన్ల మంది దీని బారిన పడ్డారు. ఇందులో భారతదేశం గణనీయమైన వాటాను కలిగి ఉంది. భారతదేశంలో సుమారు లక్ష మందికి పైగా పిల్లలు టైప్ 1 మధుమేహంతో జీవిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో దీని ప్రాబల్యం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లో ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉదాహరణకు, హర్యానాలోని కర్నాల్‌లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మందికి 26.6 మందికి ఈ వ్యాధి ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 4.27 మందిగా ఉంది.

**లక్షణాలు ఇలా ఉంటున్నాయి..**

ముంబైకి చెందిన 16 ఏళ్ల విద్యార్థి ఆరవ్ మెహతా మాట్లాడుతూ, టైప్ 1 మధుమేహంతో జీవించడం అనేది ఎప్పుడూ సిద్ధంగా ఉండటమే అని తెలిపారు. "నా ఫోన్ మాదిరిగానే నా ఇన్సులిన్ కిట్‌ను కూడా ఎప్పుడూ నా వెంట తీసుకెళ్తాను. ఇది నా జీవితంలో ఒక భాగమైపోయింది" అని ఆరవ్ పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లోని బీజే మెడికల్ కాలేజ్ అధ్యయనం ప్రకారం, టైప్ 1 మధుమేహం ఉన్న పిల్లల్లో 81.4% కేసులలో అధిక మూత్రవిసర్జన (పాలియూరియా), అధిక దాహం (పాలిడిప్సియా) లక్షణాలు కనిపించాయి. "టైప్ 1 మధుమేహం యొక్క ప్రారంభ నిర్ధారణ ప్రాణాలను కాపాడుతుంది. వివరించలేని బరువు తగ్గడం లేదా అధిక దాహం వంటి సంకేతాలను తల్లిదండ్రులు ఎప్పుడూ విస్మరించకూడదు" అని డయాబెటాలజిస్ట్ డాక్టర్ సమీర్ మల్హోత్రా అన్నారు.

**చికిత్స, క్యూర్ ఎలా ఉంటుంది..**

ప్రతిరోజూ అనేక ఇంజెక్షన్లు తీసుకోవడం లేదా ఇన్సులిన్ పంపులను ఉపయోగించడం. సరైన స్థాయిలను నిర్వహించడానికి క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను తనిఖీ చేసుకోవడం. కార్బోహైడ్రేట్లు నియంత్రించబడిన సమతుల్య భోజనం తీసుకోవడం. ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలి.

**భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లు**

పిల్లలకు మధుమేహం వస్తుందని చాలా మందికి తెలియదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఇన్సులిన్, పర్యవేక్షణ పరికరాలు, శిక్షణ పొందిన ఆరోగ్య నిపుణుల అందుబాటు సరిగా లేదు.



జీవితకాల ఇన్సులిన్ థెరపీ, పర్యవేక్షణ ఖర్చు చాలా కుటుంబాలకు భరించలేని భారంగా మారుతోంది. పిల్లలు సామాజిక వివక్షను ఎదుర్కొని, భావోద్వేగ, మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది.

పరిష్కార మార్గాలు

టైప్ 1 మధుమేహం లక్షణాలు, దానిని ఎలా నిర్వహించాలో ప్రజలకు అర్థం చేసుకోవడానికి అవగాహన ప్రచారాలు సహాయపడతాయి. దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలను మెరుగుపరచాలి, తద్వారా ఇన్సులిన్, రక్తంలో చక్కెర పర్యవేక్షణ సాధనాలు సులభంగా అందుబాటులో ఉంటాయి. పిల్లలలో మధుమేహాన్ని త్వరగా గుర్తించి, చికిత్స చేయడానికి వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. కుటుంబాలకు అవసరమైన సహాయం లభించేలా చూసుకోవడానికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో టైప్ 1 మధుమేహాన్ని చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు.

## విటమిన్ బి 12 లోపంతో బాధపడుతున్నారా ఈ ఒక్క వస్తువును పెరుగుతో కలిపి తినండి..



మన ఆరోగ్యానికి విటమిన్లు, మినరల్స్ అవసరం తప్పనిసరి. విటమిన్ల లోపం కారణంగా తీవ్ర అనారోగ్యాల బారినపడాల్సి వస్తుంది. శరీరానికి అత్యంత అవసరమైన సూక్ష్మ పోషకాల్లో విటమిన్ బి12 ఒకటి. విటమిన్ బి 12 మన శరీరానికి చాలా ముఖ్యమైనది. ఇది నీటిలో కరిగే విటమిన్. రక్తహీనత నుంచి మతిమరుపు వరకు.. నరాల బలహీనత నుంచి డిప్రెషన్ వరకు ఎన్నో రకాలుగా ఇది మనల్ని ప్రభావితం చేస్తుంది. మన శరీరంలో విటమిన్ బి 12 తగినంత లేకపోతే అనేక సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. ముఖ్యంగా అరికాళ్లు, అరచేతుల తిమ్మిర్లు ఎక్కువగా వస్తుంటాయి. అయితే, దీనిని భర్తీ చేసేందుకు తగిన ఆహారాన్ని తీసుకోవచ్చు. అయితే దీన్ని పెంచుకోవడానికి ఆహారంలో ఏయే అంశాలు చేర్చుకోవాలో చాలా మందికి తెలియదు. కాబట్టి, అందుకు అవసరమైన ఆహారాలేంటో తప్పనిసరిగా తెలుసుకోవాల్సి ఉంటుంది. పెరుగులో కొంత మొత్తంలో విటమిన్ బి 12 ఉంటుంది. కానీ మీరు దానికి పోషక ఈస్ట్ జోడించినప్పుడు, ఇందులోని బి 12 మరింత ఎక్కువ అవుతుంది. ముఖ్యంగా శాకాహారులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషక ఈస్ట్ అనేది ప్రత్యేక ఆహార-గ్రేడ్ ఈస్ట్ నుండి తయారైన పసుపురంగు పొడి. దీనికి కృత్రిమంగా విటమిన్ బి12 కలుపుతారు. ఇది జున్ను వలె రుచిగా ఉంటుంది. మరియు మార్కెట్లో సులభంగా లభిస్తుంది. మీరు 1 కప్పు పెరుగులో 1 టీస్పూన్ పోషక ఈస్ట్ తీసుకోవచ్చు. దీన్ని బ్రేక్ ఫాస్ట్ లేదా లంచ్ తో తీసుకోవచ్చు. రుచిని పెంచడానికి మీరు కొద్దిగా నల్ల ఉప్పు లేదా కాల్చిన జీలకర్రను జోడించవచ్చు. రోజూ పెరుగులో 1-2 టీస్పూన్ల న్యూట్రీషియస్ ఈస్ట్ కలిపి తీసుకుంటే సరిపోతుంది. ఇది మీ రోజువారీ విటమిన్ బి 12 అవసరాన్ని చాలావరకు నెరవేరుస్తుంది.

**బహిరంగంగా ధూమపానం చేస్తే రూ.13,000 ఫైన్ కట్టాల్సిందే...!**

మేకప్ లేకుండా చూసుడు కష్టమే..! ఎయిర్‌పోర్టులో మహిళకు వింత అనుభవం

అలాంటి మెసేజ్‌లతో జర భద్రం..! హైదరాబాద్ జలమండలి అలెర్ట్..

అమెరికా స్పెల్లింగ్ బీ పోటీల్లో భారత సంతతి బాలుడి ఘన విజయం..

అయితే, ఇది ప్రత్యేకించి మీరు మాంసం, చేపలు తినకపోతే. ఈ మిశ్రమం విటమిన్ బి 12 లోపాన్ని తొలగిస్తుంది. ఇది అలసట, బలహీనత మరియు మతిమరుపు వంటి సమస్యలను తగ్గిస్తుంది. పెరుగు ప్రోబయోటిక్ కాబట్టి ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మీకు ఈస్ట్ అలెర్జీ ఉంటే లేదా మీరు ఏదైనా ప్రత్యేక మందులు తీసుకుంటుంటే, వైద్యుడిని అడిగిన తర్వాత మాత్రమే తీసుకోండి. పెరుగులో లాక్టోస్ ఉంటుంది, కాబట్టి లాక్టోస్ అసహనం ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిరోజూ పెరుగు మరియు పోషక విలువలు తీసుకోవడం ద్వారా, మీ శరీరంలో విటమిన్ బి 12 స్థాయి క్రమంగా మెరుగుపడుతుంది. శాకాహారులు బి 12 పొందడానికి ఇది సరళమైన, చౌకైన మరియు ప్రభావవంతమైన మార్గం.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు పేరుతో సైబర్ మోసాలు


సిఐ యాలాద్రి....





**ఆలేరు డిసెంబర్ 30.(అఖండభూమి న్యూస్):** నూతన సంవత్సరం శుభాకాంక్షలు పేరుతో వచ్చే అపరిచిత లింకులను క్లిక్ చేయొద్దని ఆలేరు సిఐ యాదాద్రి ప్రజలకు సూచించారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ వాట్సాప్ గ్రూప్ లలో వచ్చే గ్రీటింగ్ లింక్స్ తో భద్రతగా ఉండాలని అన్నారు. కలర్ఫుల్ గ్రీటింగ్స్ అంటూ మాల్వేర్ లింక్స్ ను సైబర్ నెరగల్లు పంపించే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేశారు. నూతన సంవత్సరం వేళ సన్నిహితులను సైబర్ నేరాల పట్ల అప్రమత్తం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. సైబర్ నేరానికి గురైన తక్షణమే 1930 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని చెప్పారు. నూతన సంవత్సర ప్రత్యేకతలు అంటూ మోసాలకు పాల్పడే ప్రమాదాన్ని ఆయన వివరించారు. ఫేక్ ఆన్లైన్ ప్రకటనలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తక్కువ ధరలకే వస్తువులు అంటే నమ్మి మోసపోవద్దని అన్నారు. అపరిచిత లింక్స్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయొద్దని సూచించారు. లక్షల్లోని వస్తువులు వేలల్లో వస్తాయంటే మోసమే కదా అని అన్నారు. క్యాష్ ఆన్ డెలివరీ అంటూ లింక్ కనిపిస్తే నమ్మొద్దని చెప్పారు. అపరిచిత లింకులను తొందరపడి క్లిక్ చేస్తే నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నూతన సంవత్సరం సందర్భంగా నిబంధనలను అతిక్రమించి, మద్యం సేవించి, వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను తమ నివాసాలలో చేసుకోవడం మంచిదని అన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిని జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బయటకి పంపకుండా చూసుకోవాలని సూచించారు....

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నిర్వహించిన వైకుంఠ ఏకాదశి వేడుకలలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య.





**రాజపేట డిసెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మంగళవారం నాడు నిర్వహించిన వైకుంఠ ఏకాదశి వేడుకల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సప్త ద్వారాల గుండా వెళ్లి శ్రీ స్వామివారిని ఆయన దర్శించుకున్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ అష్టోత్తర పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి, సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలో జరిగిన ముక్కోటి ఏకాదశి పూజలలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ప్రజలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559